


పాదయాత్రలో భాగంగా ఇచ్చోడ గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాలను సందర్శించిన భట్టి విక్రమార్క


# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్



శనివారం | 18 | మార్చి | 2023 | పేజీలు : 11


# అకాల వర్షం..అపారనష్టం

## వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న, పత్తి, మిర్చి, బొప్పాయి పంటలు రైతుల కళ్లల్లో కన్నీరు.. నష్టపరిహారం కోసం ఎదురుచూపు

రెండు రోజులుగా కురిసిన అకాల వర్షం వల్ల రైతన్నలకు అపారనష్టం వాటిల్లింది. వర్షానికి మొక్కజొన్న, పత్తి, మిర్చి, బొప్పాయి, మామిడి పంటలు దెబ్బతిన్నాయి. చాలా చోట్ల మామిడికాయలు రాలిపోయాయి. బొప్పాయి, మొక్కజొన్న పంటలు నేలబారాయి. కల్లాల్లో ఉన్న మిర్చి తడిసిపోయింది. కరకగూడెం మండలంలో తాటిగూడెం, భట్టుపల్లి, రేగళ్ళ, చొప్పాల, రాయన్నపేట, కొవులూరు గ్రామాల్లో సాగు చేసిన మిర్చి వర్షానికి దెబ్బతింది. మధిర మండలంలోని మల్లారం, జాలిముడి, రొంపిమల్ల, రామచంద్ర పురం, సిరిపురం, వంగవీడు, రాయపట్నం, మడుపల్లి గ్రామాలలో అకాల వర్షాలకు, ఈదురుగాలులకు మొక్కజొన్న, పెసర, మినుము పంట పొలాలు దెబ్బతిన్నాయి. తల్లాడ, మొక్కజొన్న, ఏన్కూరు, జూలూరుపాడు, ఇల్లందు తదితర ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయాధికారులు పలు చోట్ల పంటలను పరిశీలించి సూచనలు అందచేశారు. నష్టపోయిన తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.









## జిల్లాలో మాతృ మరణాలను నివారించాలి

### – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, మార్చి 17 (మనం బ్యూరో)** : జిల్లాలో మాతృ మరణాలను నివారించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మాతృ మరణాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రసవ సమయంలో వివిధ కారణాలతో మరణిస్తున్న గర్భవతులను, సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించి సంరక్షించాలన్నారు. జిల్లాలో ఏప్రిల్, 2022 నుండి నేటి వరకు 11 మాతృమరణాలు సంభవించినట్లు, ఇందులో 7 మరణాలు ప్రసవ సంబంధ కారణాలు ఉండగా, మిగతా 4 మరణాలు ఇతర కారణాలతో జరిగినట్లు ఆయన తెలిపారు. సమీక్షలో మరణాల కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులు, మరణించిన వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సలహాలు చేస్తూ,సరైన సమయంలో వైద్యం అందిస్తూ, తీసుకోవాల్సిన పోషకాహారం పై గర్భవతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రసవానంతరం 45 రోజులు ప్రతి కేసును పర్యవేక్షణ చేయాలన్నారు. తల్లిపాలు సరిగా రాని వారికి, మాతృ మరణాలు జరిగిన శిశువులకు తల్లి పాలు బ్యాంకు నుండి తల్లిపాలు పొందేలా అవగాహన కల్పించాలన్నారు. ఇడిడి కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఏఎన్సి పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. సీరియస్ కేసుల విషయంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉంటూ, అందుబాటులో ఉండాలన్నారు. కేటాయించిన విధుల సక్రమంగా చేపట్టని వైద్యాధికారి నుండి వివరణ కు ఆదేశించాలని, ఏఎన్ఎం, ఆశా లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు , జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, గైనకాలజీ హెచ్ఓడి కృప ఉషశ్రీ, మమత వైద్య కళాశాల గైనకాలజీ హెచ్ఓడి డా. విజయశ్రీ, ఫోగిసి బాధ్యులు డా. రెహానా బేగం, ప్రాజెక్ట్ అధికారులు, వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## జెపిసి వేసి నిజాలు తేల్చాల్సిందే..

### బిఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత నామ

### గాంధీ విగ్రహం ఎదుట ఎంపీల ధర్నా




**ఖమ్మం, మార్చి 17(మనం బ్యూరో)** : అదానీ అంశంపై జేపీసీ వేసి ,నిజాలు తేల్చాల్సిందేనని బీఆర్ఎస్, విపక్ష సభ్యుల మొండి పట్టు పట్టడంతో శుక్రవారం పార్లమెంట్ లో తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడింది. దీంతో పార్లమెంట్ సమావేశాలు బీఆర్ఎస్ ఎంపీల ఆందోళనతో సోమవారానికి వాయిదా పడ్డాయి. నామ నాగేశ్వరరావు నాయకత్వం లో బీఆర్ఎస్ ఎంపీలు స్పీకర్ వెల్ లోకి దూసుకెళ్లి ఆందోళన నిర్వహించడంతో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది.పార్లమెంట్ వాయిదా అనంతరం విపక్ష ఎంపీల మద్దతుతో బీఆర్ఎస్ ఎంపీలు గాంధీ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా , మోడీ అలసత్వాన్ని నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. మోదీ డౌన్ డౌన్.. ఎల్ఐసీని కాపాడాలి... అదానీ అవకతవకలపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీ అంశంపై జేపీసీ వేసి, పార్లమెంట్ లో చర్చకు అనుమతించేంత వరకు అవిశ్రాంతంగా మా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అదానీ – హిండెన్ బర్గ్ అంశంపై తక్షణమే సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేసి, నిజాలు నిగ్గు తేల్చాలి డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని దుయ్యబట్టారు. ప్రజా ప్రతినిధులమంతా దేశ రాజధానిలో న్యాయం కోసం రోడ్ల మీదకు వచ్చి ఉద్యమిస్తుంటే ప్రధాని మోడీ తనకేమీ పట్టనట్లు ఉండడం దారుణమని అన్నారు.

# మంచి పనులు చేసిన ప్రభుత్వాన్ని బాధ్యతగా గెలిపించాలి

## – సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**సత్తుపల్లి టౌన్, మార్చి 17 (మనం న్యూస్):** 58,59 జి ఓ ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణి ఈ గొప్ప అవకాశం మళ్ళీ పోతే రాదని జీవో నెంబర్ 58 15 కింద పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 2020 కంటే ముందు నిరుపేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. మార్కెట్ విలువ ప్రకారం రెండు లక్షల్లో చెల్లించాలంటే నిరుపేదల వల్ల కాదని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశం మళ్లీ ఎప్పుడు రాదని ముందుగానే గ్రహించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇది రాజకీయం కోసం కాదని తెలంగాణ ప్రభుత్వం మీ యెడల ఎంత శుద్ధితో పనిచేస్తుందో గ్రహించాలని సూచించారు. స్థానిక ఎన్టీఆర్ నగర్లో కుంట ఇరవై లక్షల పైగా ఉందని రేజర్లలో ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. మీరంతా మంచి పనులు చేసిన ప్రభుత్వాన్ని గెలిపించేందుకు బాధ్యతగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కళ్యాణ లక్ష్మి , షాదిముబారక్ వరకు ఆసరా పింఛన్లు ఏ పథకం ఇచ్చిన సత్తుపల్లి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని మీరంతా గమనించాలని గతంలో ఉన్న రోడ్లు, ఇప్పుడున్న రోడ్లను మీ గుండె మీద వేసుకొని ఆలోచన చేయాలని చెప్పారు. మీ కళ్ళ ముందు జరిగిన అభివృద్ధిని ఆవిష్కృతం చేసిన ప్రభుత్వాన్ని ఎప్పుడు మర్చిపోవద్దని చెప్పారు కొత్తగా సైడ్ డ్రైన్ లు కూడా మంజూరు చేయబోతున్నా మని ఇప్పటికే నిర్మాణంలో ఉండగా అన్ని వార్డులో కమ్యూనిటీ హాల్లో కూడా నిర్మించబోతున్నట్లు పేర్కొన్నారు. కెసిఆర్ విజయంతో పట్టణాలను ఆధునికరించాలని వలస పోతున్న కుటుంబాలను ఆదుకోవాలని అభివృద్ధి పథకాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఈ మూడేళ్ల కాలంలో ఇప్పటికే 55 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించామని కేవలం ఒక్క వంద కోట్లు తోటే సత్తుపల్లి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కేటాయించింది అని చెప్పారు. 2020 కంటే ప్రభుత్వం ఇచ్చిన భూములు పట్టాలు కలిగి ఉన్నాయా లేదా గమనించి జీవో 58, 59లో దరఖాస్తు చేసుకోవాలని నిరుపేదలను కోరారు. అలాగే వ్యవసాయ భూములు కూడా పటాలు ఉన్నాయో లేదో గమనించాలని చెప్పారు.మాటలు చెప్పేవారు ప్రభుత్వాన్ని విమర్శించేవారు చాల మంది ఉంటారని , విమర్శించడం చాల తేలికని అభివృద్ధి చేయడం కష్టం అని, అభివృద్ధి చేశామని మూడుసార్లు ఎమ్మెల్యే ప్రజలు గెలిపించారని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారు భారతదేశంలోనే స్వపరిపాలన స్వచ్ఛమైన పరిపాలన అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ఈసారి కూడా అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# జిరాక్స్ షాపులో ఏం జరుగుతోంది...?

## – పరీక్ష జరుగుతుండగానే తెరుచుకున్న జిరాక్స్ షాపు




**కారేపల్లి, మార్చి 17 (మనం న్యూస్) :** కారేపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత రెండు రోజుల క్రితం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కావడంతో నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రం సమీపంలో 144 సెక్షన్ అమలులలో ఉంటుంది. దీంతో పాటుగా పరీక్షా కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ దుఖాణాలు మొత్తం మూసివేయాలనే నిబందన ఉంది. విద్యార్థుల భవిష్యత్తు, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరగాలనే అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనలు అమలు చేస్తున్నారు. అయితే కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద ఈ నిబంధనలు తుంగలో తొక్కి పరీక్ష జరుగుతున్న సమయంలో యధేచ్ఛగా జిరాక్స్ షాపు తెరిచారు. దీనికి సంబధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో ఇంటర్ విద్యార్థులకు పరీక్ష జరిగింది. ఈ కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న శ్రీ ఆంజనేయ కంప్యూటర్స్ ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్ తెరిచే ఉంచడం గమనార్హం. కారేపల్లిలో ప్రభుత్వ జూనియర్, ఆదర్శ కళాశాలలు పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఈ కళాశాలలకు చెందిన విద్యార్థులు జంబ్లింగ్ పద్ధతిలో ఒక కళాశాల విద్యార్థులు మరోక కేంద్రంలో పరీక్షాలు రాస్తున్నారు. సాధారణంగా ఫలితాలు, ఉత్తీర్ణత శాతాలు లాంటి అనేక అంశాలలో రెండు కళాశాలలు మధ్య పోటీ ఉండటంతో పరీక్షలను ఎప్పుడూ రెండు కళాశాలలకు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కూతవేటు దూరంలో ఉన్న జిరాక్స్ దుఖాణం తెరిచి ఉంచడం పట్ల అన్ని షాపులకు ఉన్న నిబంధనలు ఈ దుఖాణానికి వర్తించదా...? లేదా ఇంకేమైనా ఉందా..? అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. కాగా విషయాన్ని గమనించిన మనం విలేఖరి తెరిచి ఉంచిన జిరాక్స్ షాపు ఫోటో తీసిన అనంతరం కళాశాల ముందు విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శంకర్ దుఖాణాన్ని మూసివేయించారు.

# అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన సీడీపీఓ కనకదుర్గ



**పాల్వంచ టౌన్, మార్చి 17 (మనం న్యూస్):** శుక్రవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని,జయమ్మ కాలనీ అంగన్వాడీ సెంటర్ జయమ్మ కాలనీ మినీ అంగన్వాడి కేంద్రం,వికలాంగుల కాలనీ,వనమా కాలనీ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి రికార్డ్స్, స్టాకు పరిశీలించారు,అనంతరం సిడిపిఓ కనకదుర్గ ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో ప్రీస్కూల్ నమోదు చేసుకున్న పిల్లలందరూ అంగన్వాడి కేంద్రంలో ఉండాలని ప్రీస్కూల్ కార్యక్రమాలు సిలబస్ ప్రకారం చెప్పాలని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పెరటి తోట లు ఉండాలని,స్థలములేని అంగన్వాడీ కేంద్రం లలో పాత టైర్లు,పగిలిన బకెట్లు, టబ్బులలో కుండీలలో,మొక్కలు నాటాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వంటి పూట బడులు ఉన్నాయని,అంగన్వాడీ కేంద్రాలకు ఇంకా ఎలాంటి ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదని,కావున అందరూ ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు అంగన్వాడి కేంద్రాలు నడిపించాలని అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ కు సూచించారు.అంగన్వాడి టీచర్లు,హెల్పర్స్ సమయపాలన పాటించాలని,ఇంటి దగ్గర నుంచి పిల్లలను తీసుకొచ్చే సమయం లో పిల్లలను ఇంటికి పంపించే సమయం లో చాలా జాగ్రత్తగా కుటుంబ సభ్యులకు పిల్లలను,అప్పజెప్పాలని అంగన్వాడీ టీచర్లకు ఆదేశించారు.అంగన్వాడి కేంద్రం పరిధిలో ఎవరైనా బాల్య వివాహాలు జరిపే కుటుంబాలను ముందుగానే గుర్తించి ఆ కుటుంబాలకు బాల్య వివాహాల వలన,జరిగితే నష్టాలను గురించి ఆ కుటుంబాలకు చెప్పాలని అంగన్వాడీ టీచర్లకు సూచించడం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ కనకదుర్గతో పాటు సూపర్వైజర్ అనసూయ పాల్గొన్నారు

# అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## – తడిసిన ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలి



**భద్రాచలం, మార్చి 17 (మనం న్యూస్) :** భద్రాచలం నియోజకవర్గం లో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని తడిసిన ప్రతి ప్రతి గింజను, మిరపను ప్రభుత్వం కొనుగోలు చేసి నియోజకవర్గంలోని రైతాంగానికి న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం సిపిఐ కన్వీనర్ రావులపల్లి రాంప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు.గోదావరి పరివాహ ప్రాంతాల్లో గతంలో వరదల కారణంగా రైతాంగం అనేక రకాలుగా నష్టపోయిందని పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం కారణంగా రైతులు నట్టేట మునిగారని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచన చేసి తడిసిన గింజకు తడిసిన మిరపకు రేటు గట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఆకోజు సునీల్ కుమార్ తదితరులు ఉన్నారు

# కిషన్‌కు బిఆర్ఎస్ శ్రేణుల నివాళి



**కారేపల్లి రూరల్, మార్చి 17 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పోలంపల్లికి చెందిన మాజీ మండల బిఆర్ఎస్ యూత్ సెల్ అధ్యక్షుడు అజ్మీరా యుగంధర్‌కు పితృవియోగం కలిగింది. అజ్మీరా యుగంధర్ తండ్రి అజ్మీరా కిషన్(70) గత కొంత కాలంగా వయోభారంతో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో గురువారం రాత్రి కిషన్ మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పోలంపల్లిలోని యుగందర్ నివాసాంలోని కిషన్ మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాచారాన్ని ఫోన్‌లో వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్, ఆదాయపు పన్ను కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్‌కు తెలపడంతొ యుగంధర్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్, సర్పంచ్‌లు గుగులోత్ సక్రు, బాణోత్ కుమార్, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, నాయకులు అజ్మీరా వీరన్న, తిప్పారపు నాగేంద్రబాబు, జర్పుల ధోనీ, ఎన్డీ నాయకుడు గుగులోత్ తేజ్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు ధారావత్ భద్రునాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డీసీసీబీ డైరెక్టర్‌గా మోదుగు పుల్లారావు నియామకం



**సత్తుపల్లి, మార్చి 17 (మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు, మాజీ ఎంపిటిసి , కిష్టారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ మోదుగు పుల్లారావు సత్తుపల్లి మండలం నుంచి జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ గా (డిసిసిబి డైరెక్టర్) నియమితు లయ్యారు, మోదుగు పుల్లారావు డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ గా నియమకం పట్ల కల్లూరు, సత్తుపల్లి మండలం బీఆర్ఎస్ ఎస్సి సెల్ మండల నాయకులు, హర్షం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మోదుగు పుల్లారావుని ఘనంగా సన్మానించారు, అనంతరం మోదుగు పుల్లారావు మాట్లాడుతూ, పదవి వన్నె తెచ్చేలా నేర్చుకుంటానని ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, జిల్లా డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం కి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గుర్రై ఎనిమిది గొర్రెలు మృతి

**తిరుమలాయపాలెం, మార్చి 17 (మనం న్యూస్) :** పిడుగుపాటు గుర్రై 8 గొర్రెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం ఎర్రగడ్డలో జరిగింది బాధితులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం లకారం గ్రామానికి చెందిన కూరపాటి పుల్లయ్య శాంతినగర్ చెందిన గోపి దేశి లక్ష్మణ్ అనువారు గత రెండు నెలల క్రితం నుండి తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో గొర్రెలు మేకలను మేపుకుంటూ ఇక్కడే ఉంటున్నారు. శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో పిడుగు గొర్రెల మందపై పడటంతో ఎనిమిది గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి వీటి విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని,ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని యజమాని కూరపాటి పుల్లయ్య తెలిపారు. సంఘటన స్థలాన్ని తిరుమలాయపాలెం ఏఎస్ఐ రాఘవయ్య ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

## నృత్య ప్రదర్శనలో సర్వజ్ఞ విద్యార్థిని ప్రతిభ



**ఖమ్మం టౌన్, మార్చి 17 (మనం న్యూస్)** : భారత్ ఆర్ట్స్ అకాడమి, వారి ఆధ్వర్యంలో ఈ నెల 08వ తారీఖున హైదరాబాద్‌లో జరిగిన ఉగాది మరియు మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఖమ్మం వి.డి.వోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల 4వ తరగతి విద్యార్థిని కె. లక్షణ్య, పాల్గొని అద్భుతమైన ప్రతిభకనబరిచి పలువురి ప్రశంసలు అందుకుంది. దీనిలో భాగంగా లక్షణ్య అద్భుతమైన ప్రదర్శనకు అభినందన పత్రం, భారత్ ఆర్ట్స్ అకాడమి వారి నృత్య చూడమణి అవార్డ్‌తో పాటు పులువురి ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల డైరక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని నృత్య పోటిలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, తమ విద్యార్థులు చదువుతో పాటు అనేక సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించడం మరియు, చిన్నారులకు చిన్నతనం నుండే మన సంస్కృతిపై మక్కువను పెంచడంలో ఎంతో తొడ్పతాయి అని తెలిపారు.విద్యార్థుల ఆల్‌రౌండ్ డెవలపమెంట్ కోసం పాఠ్యాంశాలకు ప్రాధాన్యతనిస్తూనే సహపాఠ్య, పాఠ్యేతర అంశాలకు సైతం ప్రత్యేక శ్రద్ధతో అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. అందువల్లే తమ విద్యార్థులు అన్ని రంగాలో రాణి స్తున్నారని పాఠశాల డైరక్టర్స్ హర్షం వ్యక్తం చేస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## ఐటిఐ అప్రెంటిస్ ఉద్యోగ మేళాకు విశేష స్పందన




**సత్తుపల్లి, మార్చి 17 (మనం న్యూస్)** : స్థానిక పట్టణ పరిధిలోని శ్రీ జలగం వెంగళరావు ఐటిఐ కళాశాల ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన ఐటిఐ ఎలక్ట్రికల్, డీజిల్ మెకానిక్, పిట్టర్ ట్రేడుల్లో పూర్తిచేసిన అభ్యర్థులకు అప్రెంటిస్, ఉద్యోగమేలకు 150 మంది హాజరవగా 130 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగ అర్హత సాధించారని, నిర్వాహకులు జిల్లా ఐటిఐ కళాశాల కన్వీనర్ ఏ శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు, అర్హత సాధించిన విద్యార్థులు హైదరాబాదు కు చెందిన యమ్ యన్ సి అశోక్ లేలాండ్ తో పాటు వి ఎల్ ఆర్ ఇండస్ట్రీస్ కొత్తగూడానికి చెందిన కంపెనీలలో అర్హత సాధించారని ఈ కార్యక్రమంలో హైదరాబాద్కు చెందిన వివిధ కంపెనీల హెచ్‌ఆర్ లతోపాటు శ్రీ జేవియర్ ఐటిఐ కళాశాల యాజమాన్యం వెంకటాచారి తో పాటు కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది తదితరులు అర్హత సాధించిన విద్యార్థులను అభినందనలు ఇచ్చారు.

## డాక్టర్ జిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టిబి పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్లు పంపిణీ




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 17 (మనం ప్రతినిధి)** : డాక్టర్ జిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత తెలంగాణ రాష్ట్ర ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆదేశాను సారం, శుక్రవారం శ్రీనగర్ కాలనీ మూడవ లైన్ లో గడల క్యాంపు కార్యాలయం జనహితలో టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను పంపిణీ చేశారు. డాక్టర్ గడల శ్రీనివాసరావు గతంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు నెలలు టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను ఉచితంగా అందచేస్తానని మాట ఇచ్చి ఐదవ నెల 215 టీబీ పేషెంట్లకు ఉచితంగా న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను అందజేసినట్లు, డాక్టర్ జిఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ చంద్రగిరి అంజి తెలిపారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడ హరినాయక్, నందిని అనిలా రెడ్డి, సవిత, నీత , టీబి సూపర్వైజర్లు. రఫెల్, కృష్ణవేణి, రవి తదితరులు పాల్గొన్నారు.

## దిశ కమిటి సమావేశం వాయిదా

### – కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 17 (మనం ప్రతినిధి)** : నేటి ఉదయం 10 గంటలకు ఐ డి ఓ సి కార్యాలయంలో జరుగనున్న దిశా కమిటీ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. తదుపరి నిర్వహించనున్న కమిటీ సమావేశం తేదీని ప్రకటిస్తామని ఆయన చెప్పారు. జిల్లాకు చెందిన పార్లమెంట్, శాసనమండలి, శాసనసభ్యులు, ఎంపీపీలు, దిశా కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు కమిటీ సమావేశం వాయిదా పడిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు.

# ఏదులాపురంలో 'సిపిఐ' విజయకేతనం

### – గౌరెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవమైన పాలకవర్గం
### – నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
### – రంగులు చల్లుకొని ఘనంగా సంబరాలు



**ఖమ్మం రూరల్, మార్చి 17 (మనం న్యూస్)** : ఖమ్మం జిల్లా రూరల్ మండలం ఏదులాపురంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికల్లో సిపిఐ పార్టీ సభ్యులు శుక్రవారం విజయకేతనం ఎగరవేశారు. గత పాలకవర్గం గడువు ముగియడంతో రాష్ట్ర కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు నిర్వహించింది. దీనిలో భాగంగా మార్చ్ 10,13 ,14 తేదీల్లో నామినేషన్లను స్వీకరించారు. కాగా సిపిఐ పార్టీ నుంచి ఏడుగురు సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. రెండవ నామినేషన్ వేయకపోవడంతో నామినేషన్ దాఖలు చేసిన సిపిఐ పార్టీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి అసిస్టెంట్ రిజిస్టర్ కోపరేటివ్ సొసైటీ అధికారి నాగేశ్వరరావు ఎన్నిక పత్రాన్ని సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు మాట్లాడుతూ... సొసైటీ ఏర్పాటు నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ తన విజయకేతనాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తుందన్నారు. ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీని బలహీనపరచాలని చూస్తున్న అరాచక శక్తుల ఆశలు అడియాసలు అవుతున్నాయని చెప్పటానికి ఇదే ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రజలకు అండగా గ్రామ అభివృద్ధిలో భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా చేతబట్టి ఎప్పుడు బాసటగా ఉంటుందన్నారు. గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడిగా వేల్పుల లింగయ్య ,కార్యదర్శిగా మార్గం లింగం, సభ్యులుగా బద్దల బోరయ్య, ఈర్ల సంగయ్య, బద్దల మల్లయ్య, నకిర ఉప్పమ్మ , బద్దల అరుణలు ఎన్నికయ్యారు. అనంతరం గ్రామంలోని పురవీధుల్లో రంగులు చల్లుకుని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కరరావు, మండల సమితి సభ్యులు దండి రంగారావు,వెన్నం భాస్కరరావు, మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, వరంగల్ క్రాస్ రోడ్ గ్రామ శాఖ కార్యదర్శి వెంపటి వెంకట సురేందర్, ఏదులాపురం గ్రామ శాఖ కార్యదర్శి రామిడి రమేష్ ఏర్పుల రాములు, చల్ల రాములు తదితరులు ఉన్నారు.

# అధికారుల, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

### – గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేసే వారే లేరా?



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 17 (మనం న్యూస్)** : మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ భవనాన్ని కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్ల కట్టిన గోడలు కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గూడేలను, తండాలను గ్రామపంచాయతీలుగా చేసి, అభివృద్ధిని సులువుగా చేసుకోవాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలలో అధికారులు, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వల్ల అబ్బుగూడెం గ్రామపంచాయతీ, గ్రామపంచాయతీ భవనాన్ని శిథిల వ్యవస్థ, కట్టిన గోడలు కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనిపై సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని త్వరగా పూర్తిచేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. లేదంటే గ్రామంలో ఉన్న ప్రజలందరూ కలిసి కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నారు. పక్కనున్న గ్రామపంచాయతీ లోని గ్రామపంచాయతీ భవనాలు పూర్తి అవ్వగా, 2020 సంవత్సరంలో మొదలుపెట్టి ఇంతవరకు అధికారులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేయలేక పోయినందున బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, స్థానిక నాయకులను, ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యేలను, బహిరంగంగా కొంతమంది గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

## మణుగూరు కేంద్రంగానే విద్యాసంస్థల నిర్మాణం జరగాలి

### – పాలిటెక్నిక్ కళాశాల మణుగూరులో ఏర్పాటు చేయాలి



**మణుగూరు, మార్చి 17 (మనం న్యూస్)** : నియోజకవర్గ కేంద్రమైన మణుగూరులోని విద్యాసంస్థలను ఇతర ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలను ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది శుక్రవారం జరిగిన మండల కమిటీ సమావేశంలో సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మణుగూరు కేంద్రంగా మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలను మరియు ట్రైబల్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను అశ్వాపురం తరలించడం సరికాదన్నారు బీసీ గురుకులం ఎస్సీ గురుకుల కళాశాలలను మణుగూరు లోనే నిర్మించాలన్నారు ప్రభుత్వ స్థలాలు లేవనే సాకుతో వేరే మండల తరలిస్తే ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామన్నారు గతంలో మణుగూరు నియోజక వర్గం కావాల్సిన దానిని మారుమూల ప్రాంతం పినపాక తరలించడం వలన ఈ ప్రాంతానికి అన్యాయం జరిగిందన్నారు మణుగూరు మండలంలో అపారమైన భూ వనరులు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని కోరారు మణుగూరు కేంద్రంగానే పాలిటెక్నిక్ ఇతర విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో నాయకులు కొడిశాల రాములు టీవీ ఎం వి ప్రసాద్ ఉప్పతల నరసింహారావు తోట పద్మ వై నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## కంటి వెలుగును పరిశీలించిన మున్సిపల్ వైఎస్ ఛైర్మన్ ముళ్ళపాటి..

**వైరా, మార్చి 17 (మనం న్యూస్)** : వైరా మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో స్థానిక కమ్మవారి కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట కృష్ణార్జున రావు సూర్య దేవర శ్రీధర్, కర్నాటి హనుమంతరావు, ఏదునూరి శీను, మరికంటి శివ, ఏనుగు హనుమంతరావు, డాక్టర్ తాత ఉదయలక్ష్మి హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

### – రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మందడపు రాణి



**మధిర, మార్చి 17 (మనం న్యూస్):** అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించి,రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతుసంఘం(ఏఐకేఎస్)జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మందడపు రాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అకాల వర్షాలతో మండలంలో మల్లవరం,రామచంద్రపురం,జాలిముడి రొంపిమల్ల తదితర ప్రాంతాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న,పెసర పంటలను మధిర వ్యవసాయ అధికారి డీఎన్ కె శ్రీనివాసరావుతో కలిసి రైతుసంఘం నాయకుల బృందం శుక్రవారం పరిశీలించింది.ఈ సందర్భంగా మందడపు రాణి మాట్లాడుతూ,అకాల వర్షాలు, ఈదురుగాలులు రైతుల వెన్ను విరిచాయని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం పంటనష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలని రాణి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం రైతు సంఘం నాయకులు వ్యవసాయ అధికారులు,రైతులు తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**ఖమ్మం క్రైమ్, మార్చి 17(మనం న్యూస్) :** ఖమ్మం రైల్వే స్టేషన్ యార్డ్‌లో అప్ లైన్ ట్రాక్ పై వెళ్ళు గూడ్స్ రైలు బండి కింద పడి ఒక గుర్తు తెలియని వ్యక్తి(30) ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని ఎత్తు 5.5 ,ఎరుపు ఛాయ,నల్లని వెంట్రుకలు, కోల ముఖము ,మధ్యస్థ దేహము, కుడి పొట్ట పై భాగమున ఒక పుట్టుమచ్చ ఉంది. ఆఫ్ హాండ్స్ టీషర్ట్ ,ఎర్రని కట్ బనియన్, బూడిద రంగు ప్యాంటు, మెరూన్ కలర్ డ్రాయర్, కాషాయపు రంగు కండువా ధరించి ఉన్నాడు. అన్నం ఫౌండేషన్ అధినేత అన్నం శ్రీనివాసరావుకి రైల్వే పోలీస్ వారు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని, రైల్వే పోలీసు వారి కోరిక మేరకు గవర్నమెంట్ ఆసుపత్రి తరలించారు. ఈ మృతదేహాన్ని గుర్తించినచో 9848 11 4202 9440 6275 35 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వవలసినదిగా రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కే శ్రీనివాసరావు కోరారు.

## ఎస్.బి. ఐ.టి.లో స్వేఛ్ఛ టిఎస్ ఇంటర్న్ షిప్ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 17(మనం న్యూస్) :** ఖమ్మం ఎస్.బి. ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల లో ఈ నెల 20 నుండి 10 రోజుల పాటు జరగనున్న స్వేఛ్ఛ తెలంగాణ అగ్రిటెక్ ఇంటర్న్ షిప్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ శ్రీరాం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ



విద్యార్థులకు పైతాన్, పాండాస్ , అజైల్ మెథడాలజీ,ఆరెంజ్ ఎం ఎల్,ఓపెన్ సీ వి, అపాచీ సూపర్ సెట్, తదితర కోర్సుల ద్వారా వ్యవసాయం లో నూతన సాంకేతిక పద్ధతులను వినియోగించే లా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.వ్యవసాయం లో చీడ, పీడ లను తొలగించేందుకు అనుసరించాల్సిన జాగ్రత్త లను, లీడ, పీడ లు సోకకుండా తీసుకోవాల్సిన తగు ముందస్తు జాగ్రత్తల గురించి వివరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతుల పంటల సాగు లో,అమ్మకం సందర్భం గా సమాచారం కోసం యాప్ ను రూపొందించి దాని ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి విద్యార్థులకు తెలియ జేయనున్నట్లు పేర్కొన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి, ప్రిన్సిపాల్ డా.జి. రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాస రావు, స్వేఛ్ఛ తెలంగాణ ఎగ్జిక్యూటీ , కళాశాల వ్ మెంబర్స్ బి. శివ,పి.నరేంద్ర అకడమిక్ డైరెక్టర్లు ఎ.వి.వి.శివ ప్రసాద్,జి. ప్రవీణ్ కుమార్,డా.జి. సుభాష్ చందర్, జె. రవీంద్ర బాబు,సి.ఎస్.సి. హెచ్. ఒ.డి.ఎన్. శ్రీనివాస రావు,టి.పి. ఒ.లు ఎన్.సవిత, ఎ.మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన 21వ వార్డు కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మి

**మధిర, మార్చి 17 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ లో జరిగిన కౌన్సిల్ బడ్జెట్ సమావేశానికి ఖమ్మం జిల్లా ఎడిషనల్ కలెక్టర్ స్నేహలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రోటోకాల్ కూడా పాటించలేదని, తమను సమావేశానికి వార్డు అభివృద్ధి కార్యక్రమాలకు పిలవడం లేదని,21వ



వార్డు అభివృద్ధి పనులకు సహకరించడం లేదని అడిషనల్ కలెక్టర్ స్నేహలత కు అవార్డు కౌన్సిలర్ ఎర్రగుంట లక్ష్మీ రమేష్ తెలియజేశారు.

## పెట్రోల్ బాటిల్లతో సెల్ టవర్ ఎక్కిన తెలంగాణ ఉద్యమకారులు

### –డిమాండ్లను పరిష్కరించేంతవరకు ఆమరణ నిరాహార దీక్ష విరమించబోమని ప్రకటన
### –కలెక్టర్ తో చర్చల అనంతరం దీక్ష విరమణ







**పాల్వంచ టౌన్, మార్చి 17 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో గత మూడు రోజులుగా తెలంగాణ సాధించుటలో ప్రముఖ పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యమకారులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. శుక్రవారం దీక్షలో భాగంగా పెట్రోల్ బాటిల్లతో సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమంలో పాల్గొన్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఉద్యమకారులు ఆందోళన బాట పట్టారు. రాష్ట్రంలోని ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ స్థానిక అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు.గత రెండు రోజులుగా దీక్ష కొనసాగిస్తున్నారు.ప్రస్తుతం దీక్ష మూడో రోజుకు చేరుకున్న తరుణంలో.ఆయన ఆరోగ్యం క్రమేపి క్షీణిస్తుండడంతో ఆయనకు మద్దతుగా నలుగురు ఉద్యమకారులు సెల్ టవర్ ఎక్కారు.తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పాల్వంచ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని తేల్చి చెప్పారు.ఉద్యమకారుల ఆందోళనతో ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి.ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఉద్యమకారులను వారికి నచ్చచెప్పి టవర్ దింపే ప్రయత్నం చేస్తున్నారు. అయినా వినకపోవడంతో జిల్లా కలెక్టర్ వారిని కలెక్టర్ ఆఫీస్ కు ఆహ్వానించి చర్చలు జరిపి మీ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్ కు డి ఆర్ వో అశోక్ చక్రవర్తి నిమ్మరసం ఇచ్చి దీక్షని విరమింప చేశారు.

## అయితగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీఎస్పీ ఆందోళన



**ఖమ్మం, మార్చి 17(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో గ్రూపు 1 పరీక్ష పత్రాల లీకునకు స్పందించి బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హైదరాబాద్ లో ఆమరణ నిరాహారదీక్షకు దిగగా పోలీసులు ఆయన్ను అరెస్టు చేయడానికి నిరసనగా ఖమ్మంలో జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేందర్ సాహు, అసెంబ్లీ ఇన్చార్జి అయితగాని శ్రీనివాస్ గౌడ్ లు ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మార్చుతుంటే తెలంగాణ యువతను ఉన్నత శిఖరాలను చేర్చిన ప్రవీణ్ కుమార్ తెలంగాణను మేదావుల తెలంగాణ గా మార్చాలని చేసే ప్రయత్నం నచ్చక ఆయనపై అక్రమ అరెస్టులకు పూనుకోవడం కుట్రపూరిత చర్య అన్నారు. ప్రవీణ్ కుమార్‌ని వెంటనే రిలీజ్ చేసి ఆయన డిమాండ్ చేసిన అంశాలపై తక్షణ చర్యలు చేపట్టకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేసి నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్చార్జి మేకతొట్టి పుల్లయ్య, మహిళా కన్వీనర్లు బానోతు రజిని, మంజుల, పాలేరు అసెంబ్లీ ఇన్చార్జి బుర్ర ఉపేందర్, పి. విజయ్, వెన్నబోయిన రమేష్, ఖమ్మంలోని వివిధ డివిజన్ల అధ్యక్షులు పెసరమల్లి రవీందర్, భరత్, పుల్లారావు, వీరేష్, షేక్ సుబానీ, చంద్ర మోహన్, దారెల్లి రమేష్, మట్టే నాగేశ్వరరావు, బాలరాజు, కొమ్ము పూలే, మల్సూర్, చిన్న రామయ్య, శంకర్ పాల్గొన్నారు.

## మధిరలోని ఆర్కే ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయం

### – ఆర్కే ఫౌండేషన్ 2వ వార్షికోత్సవ వేడుకల్లో డా.కోట రాంబాబు



**మధిర టౌన్, మార్చి 17 (మనం న్యూస్):** మధిర పట్టణంలో గల రెడ్డి గార్డెన్స్ నందు మానవసేవే మాధవ సేవ అంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్కే ఫౌండేషన్ 2వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబు మాట్లాడుతూ మధిర చుట్టుపక్కల ప్రాంతాల్లో ఆర్కే ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని, ఎక్కడైనా ఏదైనా ప్రమాదం జరిగితే అంబులెన్స్ కంటే ముందుగా దొర్నాల రామకృష్ణ ఉంటాడు అని, ఒక ఫౌండేషన్ స్థాపించి అందులో ఎంతో మంది అనాథలను, భిక్షాటన చేసేవారిని చేరదీసి రెండు సంవత్సరాలుగా దానిని నడిపించడం అనేది చాలా గొప్ప విషయం అని దొర్నాల రామకృష్ణ ను అభినందించారు. వారు చేసే సేవాకార్యక్రమాల్లో తన వంతుగా సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని అన్నారు. ఈ సందర్భంగా డా.కోట రాంబాబుని ఘనంగా శాలువాతో సన్మానించి మెమెంటో అందించారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన జబర్దస్త్ కామెడీ ఆర్టిస్ట్ అప్పారావుని, కరాటే ఛాంపియన్ షిప్ సింధు తపస్వి ని డా.కోట రాంబాబు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట రమేష్ , కోమటిడి శ్రీనివాసరావు , రాంబాబు, మేకల రమేష్ , పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుపరం ఆపాలి

## – మోడీ విధానాలకు వ్యతిరేకంగా జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం గాంధీచౌక్ , మార్చి 17 (మనం న్యూస్):** మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రవేట్ పరం చేయడం మానుకోవాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య యాత్ర గోడ పత్రికను స్థానిక పత్తి మార్కెట్ దగ్గర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సభలో సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చాక సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్నాడు ఇప్పుడు ఎనిమిది సంవత్సరాలు అవుతుంది అంటే 16 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారు నిరుద్యోగాన్ని పెంచుతూ వస్తున్నారు. అలాగే కార్మిక హక్కులను కాలరాసే చట్టాలను చేస్తా ఉంది కార్మికుల యూనియన్ల దెబ్బతీసే విధంగా యూనియన్ లో పెట్టుకోకుండా సంఘాలు పెట్టుకోకుండా పోరాటాలు చేయకుండా కార్మిక కోడ్ లను రద్దు చేస్తా ఉంది. ఈ దేశంలో మతోన్మాదం సృష్టించి అన్ని రాష్ట్రాల్లో అధికారాలకు రావాలని కుతంత్రాలు చేస్తావుంది బిజెపి పార్టీ ముస్లిం మైనార్టీల మీద దళితుల మీద దాడులు చేస్తా ఉంది వీటన్నింటినీ వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజున మూడు ప్రాంతాల నుండి



జనచైతన్యాత్ర ప్రారంభమవుతుంది ఈరోజు వరంగల్ లో మొదలైన జన చైతన్య యాత్ర ఈనెల 23 వ తారీఖున ఖమ్మం గాంధీచౌక్ లో సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ సభ జరుగుతుంది ఈ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు కార్మిక వర్గం ప్రజలు అత్యధికంగా పాల్గొని ఈ సభను జయప్రదం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు 35వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ సైదులు, షేక్ హిమామ్, రంగు హనుమంత చారి, కార్మిక సంఘ నాయకులు హెచ్ పేరయ్య, తాళ్లూరి రామకృష్ణ, రాజేష్, లకావత్ బాలు, తడికమళ్ళ రమేష్, బాదావత్ బద్రు, పంది స్వామి తదితరులు పాల్గొన్నారు.

# లీకేజీకి బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలి

## – భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ
## – గ్రూప్ వన్ పరీక్ష లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
## – ప్రతి అభ్యర్థికి రూ లక్ష పరిహారం ఇవ్వాలి

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 17 (మనం ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన టిఎస్పిఎస్సి గ్రూప్ వన్ పరీక్ష పత్రాల లీకేజీపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియామకాల పేరుతో తెలంగాణ సాధన అనంతరం తొమ్మిది సంవత్సరాలుగా యువతను మభ్యపెడుతూ, రాష్ట్ర పాలనను అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. కుటుంబ పాలనే ధ్యేయంగా దోపిడీకి తెరతీసిన సీఎం కేసీఆర్ రాబోయే అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో ఓటమి తధ్యమని తెలుసుకొని, తిరిగి మరోమారు యువతను మభ్య పెట్టే ఉద్దేశంతో నిర్వహించిన గ్రూప్ వన్ పరీక్షల లో పేపర్ లీకేజీ పై తక్షణమే సిటింగ్ జడ్జితో విచారణ నిర్వహించాలని, ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో ఆశలతో కొన్ని నెలలుగా కుటుంబాలకు దూరంగా ఉంటూ, పరీక్షలలో నెగ్గాలనే ఉద్దేశంతో, లక్షలాది రూపాయలు శిక్షణకు వెచ్చించి పరీక్షలకు సిద్ధమైన అభ్యర్థులకు పరీక్షా పత్రాల లీకేజీ తో దిక్కుతోచని స్థితి ఎదురైందని ఆయన ఘాటుగా విమర్శించారు. తక్షణమే ప్రతి అభ్యర్థికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. పరీక్షా పత్రాల లీకేజీకి బాధ్యత వహించి తక్షణమే మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పరీక్ష పత్రాల లీకేజీకి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లీకేజీ పై విచారణ



నిర్వహించాలని డిమాండ్ చేసిన బీజేవైఎం నాయకులను తక్షణమే జైలు నుండి విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పాలనను నిర్లక్ష్యం చేస్తూ, ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాజపా అభ్యర్థి ఏవిఎన్ రెడ్డి గెలుపని ఆయన స్పష్టం చేశారు. తుఫాను వర్షాలకు దెబ్బతిన్న మిర్చి, మామిడి పంట రైతులను తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలోనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వంలో అమలు చేసి ఉంటే ప్రస్తుతం దెబ్బతిన్న రైతులకు ఊరటనిచ్చేదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు, కొత్తగూడెం నియోజకవర్గ కన్వీనర్ తిమిరి నరేంద్రబాబు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు పైడిపాటి రవీందర్, పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి రాపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ అగ్ని ప్రమాదంలో సుర్దేపల్లి సాఫ్ట్ వేర్ ఉద్యోగి మృతి

## – గ్రామంలో విషాదఛాయలు

**నేలకొండపల్లి, మార్చి 17 (మనం న్యూస్) :** మండలంలోని సుద్దేపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి కుంచం త్రివేణి(22) హైదరాబాదులోని స్వప్న లోక్ కాంప్లెక్స్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందింది. వివరాల ప్రకారం స్వప్న లోక్ కాంప్లెక్స్ అపార్ట్మెంట్లో త్రివేణి అద్దెకు ఉంటూ ఉద్యోగం చేస్తుంది. గురువారం సాయంత్రం అపార్ట్మెంట్లో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో త్రివేణి మృతి చెందింది. ప్రమాద ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన త్రివేణి చదువులో రాణిస్తూ ఇటీవలే హైదరాబాదులోని ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం సాధించింది. తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ కూతురు త్రివేణిని బీటెక్ వరకు చదివించారు. తల్లిదండ్రుల కష్టానికి,



ఆకాంక్షలకు అనుగుణంగా త్రివేణి పట్టుదలగా చదివి సాఫ్ట్వేర్ లో పైచేయి సాధించింది. ఉద్యోగం వచ్చిందన్న ఆనందం, అనుభూతులు పొందేలోపే అగ్ని ప్రమాద రూపంలో కూతురు దూరం కావడంతో ఆ తల్లిదండ్రుల కడుపు కోత, మనోవేదన ప్రతి ఒక్కరికి కంటనీరు తెప్పించింది. ఎన్నో కష్టాలు పడి కూతురుని ఉన్నత చదువులు చదివించామని ఉద్యోగం చేస్తూ ఆనందంగా ఉన్న సమయంలో కన్న కూతురు దూరం కావడంతో త్రివేణి తల్లిదండ్రులు రామారావు రమణమ్మ రోదనలు ఆపడం ఎవరి తరం కాలేదు. తమతో కలిసిమెలిసి సరదాగా ఉండే త్రివేణి మృతి చెందడంతో స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు.

# జిల్లా ఎస్పీని ఆహ్వానించిన సాయిబాబా ఆలయ కమిటీ

**భద్రాచలం, మార్చి 17 (మనం న్యూస్) :** శ్రీ సాయిబాబా సేవాసమితి ఆలయ కమిటీ నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్, జి, వినీత్ నీ కలవడం జరిగిందని ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈనెల 22వ తేదీ ఉగాది పర్వదినం నాడు భద్రాచలం శ్రీ సాయిబాబా వారికి భక్తుల విరాళాల ద్వారా తయారు చేయించిన స్వర్ణ రుద్రాక్షమాలను శ్రీ సాయిబాబా వారికి అలంకరించుటకు సతీసమేతంగా రావాలని ఆలయ కమిటీ వారిని కోరడం జరిగినది.వారు సంతోషంగా స్పందించి తప్పక వస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు మందరపు నాగరాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఫీల్డ్ అసిస్టెంట్లకు 'సియుజి' సిమ్‌లు పంపిణీ

**కొత్తగూడెం/ జూలూరుపాడు, మార్చి 17 (మనం ప్రతినిధి) :** జూలూరు పాడు మండలంలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకంలో భాగంగా పనిచేస్తున్న ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు (ఫీల్ అసిస్టెంట్ )కు ఎంపిడిఓ వెంకటేశ్వరావు , ఎంపిఒ రామారావు , సూపరింటెండెంట్ రవి, ఎపిఓ రవికుమార్ చేతులు మీదుగా 'సియుజి' సిమ్ కార్డులు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్ అసిస్టెంట్స్ మూడు రమేష్ ,హరికిషన్, భద్రం , రవి ,నగేష్, జగదీష్ ,షరీఫ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముదిగొండలో అధిక వర్షపాతంతో పంట నష్టం

**ముదిగొండ, మార్చి 17 (మనం న్యూస్) :** ముదిగొండ మండలంలో అకాల వర్షంతో మొక్కజొన్న నేలమట్టం అయింది దీంతో రైతులు అపార నష్టం కలిగింది పంట నష్టంని మండల వ్యవసాయ అధికారి రాధా పరిశీలించారు అనంతరం పై అధికారులు తెలియజేయునట్లుగా తెలిపారు.

# సత్యనారాయణకు ప్రముఖుల నివాళి

**వైరా, మార్చి 17 (మనం న్యూస్) :** వైరా కు చెందిన వ్యాపారి గజ్జల వెంకట సత్యనారాయణ (57) శుక్రవారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం పొందారు ఆయన భౌతికాయాన్ని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు జిల్లా దిశా కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ కట్ట కృష్ణార్జున రావు రామాలయం ఆలయ చైర్మన్ మిట్టపల్లి సత్యం బాబు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మరికంటి శివ భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు ప్రముఖ వ్యాపారి గజ్జల కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# మొక్కజొన్న రైతులకు భారీ నష్టం...

## – అన్నదాతకు నష్టపరిహారం చెల్లించండి....
## – ప్రభుత్వానికి రైతులు విజ్ఞప్తి

**తల్లాడ, మార్చి 17 (మనం న్యూస్):** తెలంగాణలో గత రెండు రోజులు నుంచి వడగండ్లతో ఈదురుగాలులతో కురుస్తున్న అకాల వర్షాలు వల్ల తల్లాడ మండలంలోని అన్నారుగూడెం మల్లారం పినపాక మంగాపురం గ్రామాల్లోని మొక్కజొన్న సాగు చేసిన రైతుల వర్షాలు వల్ల పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు తీవ్ర నష్టాన్ని గురయ్యారు, మొక్కజొన్న సాగు చేసిన పంటలను పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతుల కోరుతున్నారు ,తల్లాడ మండలంలో వెయ్యి ఎకరాల వరకు మొక్కజొన్న సాగు చేశారు ఇప్పటివరకు ఎదిగి కంకి వేసే దశకు వచ్చి పెట్టుబడి మొత్తం పూర్తిస్థాయిలో పెట్టడం పెట్టగా రైతులు నెల రోజుల్లో పంటకు చేతికి వచ్చే పరిస్థితి ఉందని, రైతులు ఎంతో ఆవేదనతో తెలిపారని చెప్పారు, రైతులు ఇప్పటివరకు ఎకరాకుషమారుగా 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారని, దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారాన్ని లెక్కించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని , రైతులు మల్లిడి రామారావు, కొమ్మినేని శ్రీనివాసరావు ఆపతి రామారావు, పోనాటి వెంకటేశ్వర్లు, గణేషుల ఆనంద్ రావు సాయిన్ని నాగేశ్వరరావు మారెళ్ళకోటేశ్వరరావు రాయపాటి నరసింహారావు కోటేశ్వరరావు గ్రామానికి చెందిన రైతులు ఉన్నారు.



# రైతులకు కన్నీరు మిగిల్చిన అకాల వర్షం

## – దెబ్బతిన్న మొక్కజొన్న పంట పరిశీలన





**బోనకల్, మార్చి 17 (మనం న్యూస్) :** అకాల వర్షంతో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మధిర ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు స్థానిక గ్రామ సర్పంచ్లతో కలిసి పరిశీలించారు. మండలంలోని తూటికుంట్ల,ఆళ్లపాడు, రావినూతల, రాయన్నపేట, గోవిందాపురం (ఎల్), గోవిందాపురం(ఏ),లక్ష్మీపురం గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో ఈదురు గాలులు మరియు అకాల వర్షం వలన దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించారు.ఈ పరిశీలనలో వ్యవసాయ శాఖ వారి ప్రాధమిక అంచనాల ప్రకారం సుమారు 6954 ఎకరాలు ఈదురు గాలుల వలన మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు.ఆయా గ్రామాల్లో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే అధికారుల అంచనా మేరకు ఇన్ పుట్ సబ్సిడీ అందించాలని పలు గ్రామాల సర్పంచులు రైతుబంధు సమితి కన్వీనర్లు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఎం గిరి కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు వేమూరి ప్రసాద్,వ్యవసాయ అధికారి అబ్బూరి శరత్ బాబు,వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్రగుంట సాధన,బండి శ్రీకాంత్,ధారగని కళ్యాణి,మరీదు త్రివేణి,గుగులోత్ గోపి, నాగినేని నాగసాయి,సర్పంచులు మర్రి తిరుపతిరావు,కిన్నెర వాణి,ఆళ్లపాడురావినూతల గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు దొంతిబోయిన భూషయ్య,షేక్ జానీ,మరీదు వెంకయ్య,కేతినేని సత్యనారాయణ,గుడిపుడి శ్రీనివాసరావు,వెనిగెళ్ళ మురళి,కంచర్ల అచ్చయ్య,ఉప సర్పంచ్ ఉయ్యూరి రాధాకృష్ణ,గార్లపాడు ఎంపిటిసి ముక్కపాటి అప్పారావు మరియు ఆయా గ్రామాల రైతులు జంగా రవికుమార్,పార ప్రసాద్,సాదినేని రాంబాబు,చావా నాగేశ్వరరావు,రామడుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువతి మృతి



**ఖమ్మం రూరల్, మార్చి 17 (మనం న్యూస్) :** గుండెపోటుతో ఓ యువతి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కస్నాతండాలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..అవిరేణి శిరీష(19) ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తిచేసి ఇంటి వద్దనే ఉంటుంది. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతుంది.శ్వాసకు సంబంధించి ఇబ్బంది పడుతూ గుండెపోటు రావడంతో వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఖమ్మం ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అప్పటికే శిరీష మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారని బంధువులు తెలిపారు. శిరీష తండ్రి గతంలోనే మృతిచెందాడు .శిరీష మృతదేహాన్ని సీపీఎం నాయకులు తమ్మినేని వెంకట్రావు, భూక్య నాగేశ్వరరావు, రంజాన్ పాషా, అవిరేణి భారతమ్మ, అవిరేణి బాబీ, కోటి తదితరులు సందర్శించి నివాలర్పించారు.

# నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్



**పాల్వంచ టౌన్, మార్చి 17 (మనం న్యూస్) :** టి ఆర్ వి కె ఎస్ తెలంగాణ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్,జెన్ కో కార్యదర్శి బిఆర్ఎస్ నాయకులు చారుగుండ్ల రమేష్ నూతన గృహప్రవేశము,సత్యనారాయణ స్వామి వ్రతము శుక్రవారం పాల్వంచలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్,పెద్దమ్మతల్లి దేవాలయం మాజీ అధ్యక్షులు మహిపతి రామలింగం,పలు కార్మిక యూనియన్ నాయకులు రమేష్ కు అభినందనలు తెలిపారు.

# శ్రీరామనవమి భక్తుల పట్ల మర్యాదగా మెలగాలి



**భద్రాచలం, మార్చి 17 (మనం న్యూస్) :** ఈనెల 30 శ్రీరామనవమి 31 మహా పట్టాభిషేకానికి భద్రాచలం విచ్చేసే భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించి, భక్తుల నుంచి అధిక రేట్లు వసూలు చేయవద్దని భద్రాచలం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు భద్రాచలం ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ ఏవి రావు శుక్రవారం నాడు భద్రాచలం పట్టణంలోని ఆటోలు, టాటా మ్యాజిక్కులు డ్రైవర్, ఓనర్స్ ను పిలిపించి భక్తుల పట్ల ఎలా వ్యవహరించాలి. ఒక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి భక్తులు శ్రీరామనవమి మహా పట్టాభిషేకానికి విచ్చేస్తారని భక్తులు పట్ల మర్యాదగా వ్యవహరించి, అధికారులు సూచించిన ధరలు మాత్రమే భక్తుల నుంచి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, కామేష్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో బొప్పాయి పంటనష్టం

## – మిర్చి, మొక్కజొన్న రైతుల ఆందోళన



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 17 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం నుండి కురుస్తున్న అకాల వర్షాల వలన, జిల్లాలోని ఉద్యాన పంటలకు కొంతమేర నష్టం వాటిల్లినట్లు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి జినుగు మరియన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో బూర్గంపాడు, లక్ష్మీపురం గ్రామాలలో రైతులు బొప్పాయి పంటను సాగు చేస్తున్నారు. అకాల వర్షం వలన చేతికొచ్చిన బొప్పాయి పంట నష్టం జరిగిందని మరియన్న తెలిపారు. పంట నష్టం విలువ సుమారు 10 లక్షల వరకు ఉంటుందని ఈ మేరకు ప్రభుత్వానికి నివేదికలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ వర్షాలు ఇంకా రెండు రోజులు ఉంటాయని వాతావరణ శాఖ వారు నివేదికలు అందజేస్తున్నడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాల వలన మిర్చి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. జిల్లాలోని మిర్చి రైతాంగం పంట చేతికొచ్చే తరుణంలో అకాల వర్షం వలన నష్టానికి గురికావాల్సి వస్తుందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మిర్చి పంటకు ఈ సీజన్లో వైరస్ తో పాటు ఇతర రకాల వ్యాధులు చోకటంతో ఎకరాల కొద్ది మిర్చి పంటను పీకేసిన సందర్భాలు అనేకం. అన్ని ఒడిదుడుకులు తట్టుకొని తీరా పంట చేతికి వచ్చే సమయంలో కాలం కాని కాలంలో, అకాల వర్షాలు పడుతుండడం వల్ల చేతికొచ్చిన పంట నష్టమేమోనని ఇచ్చి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. భద్రాద్రి జిల్లాలో వేలాది ఎకరాలలో రైతులు మిర్చి పంటను సాగు చేస్తున్నారు. ప్రతి ఏడాది మిర్చి అంటే లాటరీలా తయారైందని, మిర్చి సాగు చేసిన రైతుకు తెస్తే లాభాల పంట పండిస్తుందని, పంట దెబ్బతింటే కోలుకోలేని విధంగా రైతు దెబ్బతింటాడని, మిర్చి పంటకు పెట్టుబడులు అధికంగా పెట్టాల్సి వస్తున్నందున రైతులు ఆందోళనగానే మిర్చి పంటను సాగు చేస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. భూమి చదును చేసిన దగ్గర నుండి, నారు



కొనడం, పై మందులు ఎరువులు విపరీతంగా వాడాల్సి వస్తుండడంతో పెట్టుబడులు అధికమవుతున్నాయని, మిర్చి పంటకు సోకే రోగాలు రసాయన మందులకు త్వరగా లొంగక పోవడంతో, విపరీతంగా రసాయనాలను పిచికారి చేయాల్సి వస్తుందని, ఇంత కష్టపడి పంట పండిననంతరం, మిర్చి కోత కూలీలు స్థానికంగా లభ్యం కాకపోవడంతో ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర ఒరిస్సా మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి మిర్చి కోత కూలీలను సమకూర్చుకోవడం కూడా ఒక సవాల్ గానే మారిందని రైతులు వాపోతున్నారు. ఇన్ని కష్టాలు పడి పంట పండిస్తే తీరా పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షాల రూపంలో రైతులు కోలుకోలేని స్థితిలో నష్టాలు చవి చూడాల్సి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు. కళ్లాల్లో ఉన్న మిర్చి అకాల వర్షాలకు తడిచి పనికి రాకుండా పోతుందేమోనని రైతులు మిర్చి కళ్ళాల వద్ద ఆందోళనతో గడుపుతున్నారు. జిల్లాలో మొక్కజొన్న పంటలు సైతం అకాల వర్షానికి నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టాన్ని కలుగజేశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాల పట్ల పంట నష్టం జరగకుండా మిర్చి, కూరగాయల సాగు చేసే రైతులు తగు జాగ్రత్తలు తీసుకొని పంటను కాపాడుకోవాల్సిందిగా జిల్లా అధికారి మరియన్న రైతులకు సూచించారు.

# శ్రీ శోభకృత్ పంచాంగ ఆవిష్కరణ

**భద్రాచలం, మార్చి 17 (మనం న్యూస్) :** శ్రీ మహాగణాధిపతి శ్రీ బాలా త్రిపుర సుందరి మాత శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శుభాశీస్సులతో మార్చి 20వ తేదీ సోమవారం మాస శివరాత్రి నాడు సాయంత్రం 4 గంటల 45 నిమిషములకు భద్రాచలం శ్రీ శృంగేరి మహాసంస్థానం శ్రీ అంబా సత్రంలో నీ బాలా త్రిపుర సుందరి మాత పాదాల చెంత గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి శ్రీ గౌతమి బ్రాహ్మణ పురోహిత సంఘ సహకారంతో శ్రీ శోభకృత్ నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ జరుగుచున్నది ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జాతీయ అధ్యక్షులు శ్రీ గర్నెపూడి శ్రీరామ్ శర్మ, చకిలం కవిత ఇతర సంఘ ప్రముఖులు హాజరవుతున్నారు కావున సంఘ సభ్యులు బ్రాహ్మణ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరు అని రామా వజ్జల రవికుమార్ శర్మ రాష్ట్ర అధ్యక్షులు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం తెలిపారు.

# వడగండ్ల వానతో పంటలు దెబ్బ తిన్న రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలి:

## – పంట నష్టం నమోదు కి మాత్రమే పరిమితం కాకుండా పరిహారం అందించాలి

## – తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**కొణిజర్ల, మార్చి 17 (మనం న్యూస్ ) :** తుఫాను ప్రభావంతో గురువారం కురిసిన వడగండ్ల వాన, వీచిన గాలి కి ఖమ్మం జిల్లాలో వేలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతింది అని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజర, సిద్దిక్నగర్ గ్రామాల్లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వడగండ్ల వానతో దెబ్బ తిన్న మొక్కజొన్న పంట, మిర్చి పంట లను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో అనేక మండలాల్లో వడగండ్ల వానతో పాటు గాలి వీచి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి అని అన్నారు, మొక్కజొన్న రైతు ఎనబై నుంచి తొంభై రోజుల నుంచి కరెంటు కోతలు, సాగర్ జలాలు సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటు పంట కాపాడుకోవడానికి రైతు శ్రమ పడి తీరా పంట చేతికొచ్చే దశలో వడగండ్ల వానతో పాటు గాలి వీచి పూర్తిగా దెబ్బతింది అని రాష్ట్ర ప్రభుత్వం,



ముఖ్యమంత్రి దెబ్బ తిన్న పంటలను వ్యవసాయ శాఖ నమోదు చేయాలని ఆదేశించారు పంట నమోదు కంటితుడుపు చర్య కాకుండా నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మండవ బ్రహ్మ మేశ్వరావు, ఎస్ కె సిద్ధా,భాస్కర్, ప్రభాకరరావు, పాసంగులపాటి రవి, పాటి శ్రీనివాసరావు, కోపెల భూషణం,రవి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# 2024 నాటికి నెట్ జీరో ఎనర్జీ సంస్థగా సింగరేణి

**– 450 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి**
**– 700 మిలియన్ యూనిట్లకు చేరనున్న సింగరేణి సోలార్ పవర్**
**– సింగరేణి వాడుతున్న థర్మల్ విద్యుత్తు కి సమానంగా సోలార్ విద్యుత్ ఉత్పాదన**
**– సొంత సోలార్ విద్యుత్ తో నడిచే తొలి బొగ్గు కంపెనీగా అవతరించనున్న సింగరేణి**
**– కేంద్ర బొగ్గు శాఖ వారి సమీక్షలో సింగరేణి సోలార్ లక్ష్యాలను వివరించిన సంస్థ చైర్మన్, ఎం.డి. ఎన్.శ్రీధర్**

**సింగరేణి, మార్చి 17 (మనం న్యూస్) :** 2024వ సంవత్సరానికల్లా సింగరేణి సంస్థ తాను వినియోగించే విద్యుత్ కు సమానంగా సోలార్ విద్యుత్తు ను స్వయంగా ఉత్పత్తి చేస్తూ నెట్ జీరో ఎనర్జీ సంస్థగా అవతరించనున్నదని సింగరేణి ఎండి శ్రీధర్ అన్నారు. ఈ మేరకు సంస్థ ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతోందని, 2024 నాటికి ఏడాదికి తాను వినియోగిస్తున్న విద్యుత్తు కు సమానంగా 700 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ సరి కొత్త మైలురాయిని చేరుకోనుందని సంస్థ చైర్మన్ మరియు ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ అన్నారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు శుక్రవారం న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన దేశవ్యాప్త బొగ్గు కంపెనీల సమీక్ష సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. సింగరేణి సంస్థ తన 42 గనులు, దాదాపు 43 వేల మంది కార్మికుల కాలనీల అవసరాల కోసం ప్రతి ఏడాది 700 మిలియన్ యూనిట్ల విద్యుత్తును తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ కో నుండి కొనుగోలు చేస్తూ వినియోగిస్తుందని, ఈ విద్యుత్ ఖర్చులను పూర్తిస్థాయిలో తగ్గించుకోవడం కోసం సింగరేణిలో సోలార్ విద్యుత్తు ప్లాంట్లను పెద్ద ఎత్తున నెలకొల్పడం జరుగుతుందన్నారు.సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా మరియు పర్యావరణ హిత చర్యగా ఇప్పటికే 224 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను సింగరేణి వ్యాప్తంగా నెలకొల్పి ఏడాదికి 350 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తోందని, తద్వారా ఇప్పటికే సింగరేణి వినియోగిస్తున్న విద్యుత్తులో 50% ఆదా చేకూరిందన్నారు.2024 నాటికి సింగరేణి వినియోగిస్తున్న మొత్తం 700 మిలియన్ యూనిట్ల విద్యుత్తు కు సమానంగా సోలార్ విద్యుత్తు ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి దశ లో నిర్దేశించుకున్న 300 మెగావాట్ల సోలార్ ప్లాంట్లలో ఇంకా మిగిలి ఉన్న 76 మెగావాట్ల ప్లాంట్లను ఈ ఏడాది జూన్ చివరికల్లా పూర్తి చేయనున్నామని, తద్వారా మరో 120 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తుందన్నారు.తమ రెండవ దశ లో భాగంగా మరో 150 మెగా వాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను భూపాలపల్లి , మందమర్రి తదితర ఏరియాల్లో మరో ఏడాదిలోగా ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, వీటి నుండి మరో 230 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందన్నారు . ఈ ప్లాంట్లు 2024నాటికి పూర్తవుతాయని, తద్వారా సింగరేణి సంస్థ తన విద్యుత్ అవసరాలకు తగిన విధంగా 700 మిలియన్ యూనిట్ల వార్షిక సోలార్ విద్యుత్తును ఉత్పత్తి చేసే స్థాయికి చేరుతుందన్నారు. ఈ వివరాలను సంస్థ చైర్మన్ మరియు ఎం.డి.శ్రీ ఎన్.శ్రీధర్ సమీక్ష సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించటం జరిగింది. ఈ విద్యుత్తు సింగరేణి ప్రస్తుతం తెలంగాణ జెన్ కో నుండి కొనుగోలు చేస్తున్న యూనిట్లకు సమానం కనుక సింగరేణి సంస్థ తాను వాడే మొత్తం విద్యుత్తును సోలార్ విద్యుత్ ద్వారా సమకూర్చుకోవడం ద్వారా 2024 నాటికి కంపెనీ పూర్తి పర్యావరణ హిత సోలార్ ఎనర్జీ తో నడుస్తున్న తొలి బొగ్గు సంస్థగా దేశంలో సరికొత్త మైలురాయిని చేరుకోనున్నదని భావిస్తున్నారు. ఈ డైరెక్టర్ ఈ అండ్ ఎం డి సత్యనారాయణ రావు, జీఎం (కో ఆర్డినేషన్) ఎం సురేష్, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు, సింగరేణి సోలార్, థర్మల్ పవర్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మధిర కౌన్సిల్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ స్నేహలత

**మధిర టౌన్, మార్చి 17 (మనం న్యూస్):** మధిర మున్సిపాలిటీ కార్యాలయం నందు శుక్రవారం మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన 2023–24 సంవత్సరం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ స్నేహలత హాజరైనారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ సీఎం కెసిఆర్ మధిర మున్సిపాలిటీకి 30 కోట్లు అభివృద్ధి పనులకు కేటాయించగా అవి మిగిలిన మున్సిపాలిటీ ఆదాయం కలిపి 4573.48 లక్షల బడ్జెట్ తో మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులపై కార్యచరణ చర్చించడం జరిగినది.అనంతరంమధిర మున్సిపాలిటీలో వార్డు లోని పరిశుభ్రతపై, మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి కమిషన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి , ఏఈ నరేష్ రెడ్డి , టౌన్ ప్లానింగ్ అధికారి రమేష్ , కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు,హెల్త్ అసిస్టెంట్ రేవతి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు అండగా ఉంటాం : జెడ్పీటిసి పోశం నరసింహారావు

**మణుగూరు, మార్చి 17 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని సాంబాయిగూడెం కొండాయిగూడెం మిర్చి రైతులను కలిసి అండగా ఉంటామని కొండంత ధైర్యాన్ని చెప్పిన మణుగూరు జడ్పీటిసి పోశం నరసింహారావు శుక్రవారం నాడు కురిసిన అకాల వర్షం కారణంగా అనేక మంది



రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు ప్రధానంగా గోదావరి తీర ప్రాంతంలోని మిర్చి రైతులు తమ మిర్చిని కల్లాల్లోనే వదిలి కన్నీరు మున్నీరు అయినారు శుక్రవారం నాడు సాంబాయిగూడెం కొండాయిగూడెం గ్రామాల మిర్చి కల్లాలను మణుగూరు జెడ్పిటిసి పోశం నరసింహారావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పర్యటించింది ఈ సందర్భంగా ఆయన మిర్చి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారికి కష్ట కాలంలో అండగా ఉంటామని కొండంత ధైర్యాన్ని అందించారు ప్రత్యేకంగా మణుగూరు మండలంలో ఈ వర్షం కారణంగా నష్టపోయిన రైతుల వివరాలను అధికార యంత్రాంగం పరిశీలించి తక్షణమే నివేదిక అందజేయాలని ఆయన కోరినారు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే రేగా కాంతారావు దృష్టికి తీసుకువెళ్లి రైతాంగానికి అండగా నిలబడతామని ఆయన అన్నారు రైతులు ధైర్యంగా ఉండాలని ఆయన కోరినారు ఈ మిర్చి కల్లాలను సందర్శించిన బృందంలో మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు వెంట ప్రాథమిక పరిమితి సంఘం అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ముత్యం బాబు రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ రామసాని వెంకట్ రెడ్డి మరియు బత్తుల చంద్రరావు సతీష్ సీతారాములు ఉన్నారు.

# రైతన్న కంటనీరు తుడుస్తా..!

**– అధైర్య పడొద్దు..!**
**– నష్టపోయిన రైతులకు భరోసా ఇచ్చిన వైరా ఎమ్మెల్యే**

**వైరా, మార్చి 17 (మనం న్యూస్)** : అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు తాను అండగా ఉంటానని రైతన్న కంటనీరు తుడుస్తానని ఎవరు అధైర్య పడనవసరం లేదని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పేర్కొన్నారు



శుక్రవారం వైరా మండలంలో పలు గ్రామాల్లో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన మొక్కజొన్న పంటలను ఆయన సందర్శించి పరిశీలించారు.. ఖానాపురం గ్రామంలో ఎమ్మెల్యే తో పాటు జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల కలిసి పంటను పరిశీలించారు నష్టపోయిన రైతులు వారు ఎదుట వారి గోడు వెళ్లబుచ్చుకున్నారు ఆరుగాలం కష్టించి శ్రమించి అప్పులు తెచ్చి పండించిన పంట నేలబారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాల వారీగా పంట నష్ట వివరాలను సేకరించి నివేదికను రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు వ్యవసాయ మంత్రితో తాను స్వయంగా కలిసి రైతన్నకు న్యాయం చేసే విధంగా అన్ని విధాల తాను బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు వైరా ఏడిఏ బాబురావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి డి కె రత్నం ఏవో పవన్ కుమార్ జడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్ అహ్మద్ జడ్పిటిసి నంబూరు కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీపీ గుమ్మడి గాంధీ

**పినపాక, మార్చి 17 (మనం న్యూస్)** : రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఎంపీపీ గుమ్మడి గాంధీ తెలిపారు. శుక్రవారం పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి పంచాయతీకి



చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎంపీపీ కార్యాలయం లో అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యం, ఎల్చిరెడ్డి పల్లి సర్పంచ్ నాగభూషణం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరబద్రం, జూనియర్ అసిస్టెంట్ గణపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భవాని శంకర్, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సత్తిబాబు, వార నరసింహరావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయల చిత్రపటానికి నివాళులర్పించిన న్యూడెమోక్రసీ నాయకులు

**తిరుమలాయపాలెం, మార్చి 17 (మనం న్యూస్)** : రాయల నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ మరియు జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పిస్తూ వారి అనుభవాలను వారి కుటుంబ సభ్యులతో పంచుకుంటూ కుటుంబ సభ్యులకి సానుభూతిని తెలియజేసారు కుటుంబం మొత్తం విప్లవ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని విప్లవ కేంద్రంగా నిర్మాణం చేసుకొని ఊరినే తన కుటుంబం అనుకొని జీవించినటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి నాగేశ్వరరావు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ నాయకులు బ్రహ్మాచారి, రామనబోయిన శ్రీను, పట్టాభి, రామకృష్ణ తదితరులు వారి చిత్రపటానికి నివాళులర్పించారు

# జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాలలో 144 సెక్షన్



**కొత్తగూడెం/జూలూరుపాడు, మార్చి 17 (మనం ప్రతినిధి) :** జూలూరుపాడు మండలంలో 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు ఎస్ఐ పోటు గణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో జూలూరుపాడు పిఎసిఎస్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే కార్యక్రమం ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా ఉన్నతాధికారులు ఆదేశం ప్రకారం, ముందస్తు సమాచారంతో తహసిల్దార్ ఉత్తర్వులు ప్రకారం జూలూరుపాడు మరియు వెంగన్నపాలెం గ్రామాలలో 144 సెక్షన్ రేపు ఉదయం ఎనిమిది గంటల నుండి ఎల్లుండి ఉదయం 8 గంటల వరకు అమలులో ఉంటుందని జూలూరుపాడు ఎస్ ఐ పోటు గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మిర్చి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి



**ఏన్కూరు, మార్చి 17 (మనం న్యూస్) :** అకాల వర్షాలతో తడిసిన మిర్చి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం, సీపీఐ బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షాలకు తడిసిన మిర్చి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అమరనేని వీరభద్రం మాట్లాడుతూ.. అకాల వర్షాలతో కల్లాల్లోని అరబోసిన మిర్చి పూర్తిగా తడిచి నీళ్లతో నిండిపోయాయని, ఆరుగాలం కష్టపడి చేతికి వచ్చిన పంట నష్టపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. తడిసిన మిర్చిని నిబంధనలు లేకుండా మార్కెట్ ధరల ప్రకారం కొనుగోలు చేయాలని కోరారు. పంటల భీమాను అమలు చేయాలన్నారు. ఈ బృందంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం, సీపీఐ మండల సహాయ కార్యదర్శి చీకటి పుల్లయ్య, మండల నాయకులు మంకెన కృష్ణ, మోత్కురు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు







**మధిర, మార్చి 17 (మనం న్యూస్):** మధిర మండలంలోని మల్లారం, జాలిముడి, రొంపిమల్ల, రామచంద్ర పురం, సిరిపురం, వంగవీడు, రాయపట్నం, మడుపల్లి గ్రామాలలో నిన్న కురిసిన అకాల వర్షాలకు, ఈదురుగాలులకు దెబ్బతిన్న మొక్కజొన్న, పెసర, మినుము పంట పొలాలను మధిర వ్యవసాయ అధికారి డీఎంకే శ్రీనివాసరావు దెబ్బతిన్న పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. అలాగే నష్టపోయిన పంట వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు వెంటనే ప్రాధమిక నివేదిక పంపించడం జరుగుతుంది అని తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు వంశీ కృష్ణ,సిందూర్, కమల్ హాసన్, అమృత లు మల్లారం గ్రామ సర్పంచ్ మండదపు ఉపేంద్ర, గ్రామ రైతు సమన్వయ సమితి సభ్యులు మండదపు రామకృష్ణ,బొగ్గుల కృష్ణారెడ్డి, వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి రైతులు మందడపు రాణి, బొల్లా మధు,అయిలూరి వీర రెడ్డి,దేవవరపు జగదీష్, కృష్ణయ్య,సత్యనారాయణ పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ ఫ్లెక్సీల ఏర్పాటు

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవరెడ్డి



**తిరుమలాయపాలెం మార్చ్ 17 (మనం న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కాంక్షిస్తూ హాత్ సే హాత్ జోడయాత్రలను జయప్రదం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవరెడ్డి సారధ్యంలో తిరుమలా యపాలెం మండలంలో కోక్కిరేణి వేదుల్ల చెరువుపిండిప్రోలు కేశవాపురం క్రాస్ రోడ్ దమ్మాయిగూడెం పాతర్లపాడు జల్లేపల్లి తిప్పారెడ్డిగూడెం హైదర్ సాయిపేట చంద్రు తండా సుబ్లేడు క్రాస్ రోడ్ బీరోలు ఏలు వారి గూడెం బచ్చోడు జూపెడ పైనంపల్లి కాకరవాయి గ్రామాల్లో రాహుల్ గాంధీ కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీమతి రేణుక చౌదరి రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసాయం మాధవరెడ్డి తో కూడి ఉన్న ఫ్లెక్సీలను విస్తృతంగా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసాయం మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో రాగానే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ వితంతు వృద్ధాప్య అంగవైకల్యం కలిగివున్న వారందరికీ ఐదు వేల రూపాయలు పెన్షన్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మాణం చేసుకునేందుకు ఐదు లక్షల రూపాయలు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక సంక్షేమ పథకాలతో పాటు మరికొన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ కాంగ్రెస్ మండల నాయకులు మేకల సత్యనారాయణ చల్లా వీరభద్రం టెంకటి నాగేశ్వరరావు చామకూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షం... తడసి ముద్దయిన మిర్చి...

### – అన్నదాతల ఆవేదన..



**కరకగూడెం, మార్చి 17 (మనం న్యూస్):** రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షం తో పంటలల్ని ఆగమాగం అవుతున్నాయని రైతన్నలు లబోదిబోమంటున్నారు. మా కష్టాలు ఎవరికి చెప్పాలంటూ ఆవేదన చెందు తున్నారు. మండల పరిధిలోని మొత్తం మీద మిర్చి సాగును సుమారు500 ఎకరాలలో చేస్తున్నారు.అసలే మిర్చి తోటలో నల్లి పురుగు వల్ల పూత రాలిపోవడంతో, కాయలు కాయలేదు, అధిక దిగుబడులు కోసం అత్యధిక దారి చెల్లించి పురుగుమందులు తీసుకొచ్చి పంటను కాపాడుకున్నారు. చేతికొచ్చిన మిర్చి పంటను అకాల వర్షం వల్ల,తడిసి నేల మట్టమైందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చేతికి వచ్చిన మిర్చి తులసి ముద్దయింది. గతంలో ఎన్నడు లేని విధంగా సుమారు 500 ఎకరాలలో మిర్చి పంటలను రైతన్నలు వేశారు. అత్యధికంగా తాటిగూడెం, భట్టుపల్లి, రేగళ్ళ, చొప్పాల, రాయన్నపేట, కొవులూరు, పరిధిలోనే మిర్చి సాగు చేస్తున్నారు. ఇప్పటికే వైరస్ సోకడంతో పెట్టుబడి భారం అధిక దిగుబడి తగ్గి దిగులుగా ఉన్నా మిర్చి రైతు నోటి కాడ కూడును ఆకాల వర్షం తన్నుకుపో యింది.ఈ పరిస్థితి చూసి పలువురు రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.ఆకాల వర్షంతో జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు. రైతన్నలు అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోతే అధి కారులు వచ్చి పంట నష్టం వివరాలు నమోదు చేయాలని, రైతుల కోరుతున్నారు.సుడిగాలితో కురిసిన వాన అన్నదాత గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. చేతి కొచ్చిన సమయానికి వర్షాల వల్ల మొక్కజొన్న పంట నేలమట అయింది రైతులకు కన్నీరు మునీరుగా విలపిస్తు న్నారు. ప్రభుత్వం టార్పిన్ పట్టాలు అందజేసి అకాల వర్షాల నుండి పంటను రక్షించుకునే విధంగా రైతులందరికీ వ్యవసాయ శాఖ ద్వారా అందించాలని వారు కోరుకుంటున్నారు.

## వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటల పరిశీలన

### – రైతులకు ఏఓ పలు సూచనలు..



**కొణిజర్ల, మార్చి 17 (మనం న్యూస్):** తుఫాను కారణంగా కొణిజర్ల మండలంలో గురువారం అకాల వర్షం కురవడంతో మండలంలో వివిధ గ్రామాలలో మొక్కజొన్న పడిపోవటంతో స్థానిక మండల వ్యవసాయ అధికారి బాలాజీ వర్షానికి దెబ్బతిన్న పంటలను రైతులతో కలిసి పరిసీలించి పంటలు కాపాడుకోవడానికి పలు సూచనలు చేసినారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ శాఖ సమాచారం మేరకు వర్షాలు ఇంకా నాలుగు రోజుల వరకు ఉంటాయని తెలపడంతో రైతుసోదరులు ముందు జాగర్తగా, మోక్కజొన్న కోసిన వారు గింజలు తడవకుండా టార్పాలిన్స్ తో కప్పుకోవాలి, మొక్కజొన్న గింజలు అరబెట్టే కల్లాలు భూమికి ఒక అడుగు ఎత్తులో ఉండేలా చూసుకోవాలి, దిగువలో కల్లాలు చేసుకుంటే పై నుండి వర్షపు నీరు వచ్చి మొక్కజొన్న గింజలు మొత్తం తడిచి పోతాయి, కొంత మొక్కజొన్న పంట కంక్కులు వచ్చి గాలికి కింద పడిపోయాఇంది.క్రింద పడ్డ మొక్కజొన్నను లేపకూడదు, లేపితే మొక్కజొన్న కఱ్ఱలు విరిగిపోయేఅవకాశం ఉంటుంది , కావున పడి పోయిన మొక్కజొన్నను లేపవద్దు,లేత మొక్కజొన్నకు వర్షం తగ్గిన పదిరోజుల వరకు నీరు పెట్టవద్దు, మరియు యూరియా ఎరువులు వెయ్యవద్దు, దిగవలో మొక్కజొన్న పంట ఉంటే నీరు నిలువ లేకుండా మురుగు నీరు బయటకు పోయే విదంగా మురుగు కాలువలు తీసుకోని పంటలను కాపాడుకోవాలని సూచించారు. పల్లిపాడు పాకాలపాటి రాంబాబు మొక్కజొన్న గింజలు వర్షానికి పూర్తి స్థాయిలో తడవటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి దొడ్డిగార్ల బాలాజీ, రాంపూడి సురేష్ మరియు రైతులు ఉన్నారు.

## వర్షాలతో చేతికొచ్చిన పంట నీటి పాలు

### నట్టేట మునిగిన రైతన్న

### పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి.

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఐకేఎంఎస్






**ఇల్లందు మార్చి 17 (మనం న్యూస్):** ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామపంచాయతీలో గురువారం శుక్రవారం అకాల వర్షాల కారణంగా రైతన్న నడ్డి విరిగిన పరిస్థితి ఏర్పడింది. పరిస్థితిని పరిశీలించిన ఇల్లందు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ సంఘ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ ఎఫ్ టు య అధ్యక్ష కార్యదర్శులు బొట్టు ప్రసాద్ కందగట్ల సురేందర్లు అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈదురుగాలులతో కురిసిన అకాల వర్షాలకు వేలాది ఎకరాలలో రైతులు వేసిన పంటలకు భారీ నష్టం వాటిల్లిందని, నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్చేశారు. నష్టపోయిన మొక్కజొన్న, పత్తి, మిర్చిపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అకాలంగా వచ్చిన గులాబి తుఫాను కారణంగా పత్తి, మొక్కజొన్న, మిర్చి పంట నేలమట్టం అయ్యిందని, కల్లాల్లో ఆరపోసిన మిర్చి పూర్తిగా తడిసి ముద్దయి కొట్టుకొని పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క అప్రకటిత విద్యుత్తు కోతలు, నకిలీ విత్తనాలతో గింజలు మొలకెత్తక రైతాంగం నష్టపోతున్నారని, మరోపక్క పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించిందని ఆవేదన చెందారు.ఇలాంటి క్లిష్టమైన పరిస్థితులలో మూలిగే నక్కపై తాటిపండు పడ్డ విధంగా అకాల వర్షాల వల్ల పంటలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే నష్టపోయిన పంటలను ప్రభుత్వం సర్వే చేసి నష్టపోయిన రైతాంగానికి మొక్కజొన్న పంటకు ఎకరాకు 50 వేలు,పత్తి పంటకు ఎకరానికి ఎకరాకు లక్ష రూపాయలు మిర్చి కి 10 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నర్సింహా రావు,సర్పంచ్ మోకాళ్ల కృష్ణ,నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

**–నేరస్థులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలి**

**–ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చూసుకోవాలి**

**– ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



**మహబూబాబాద్, మార్చి 17 (మనం ప్రతినిధి):** కేసుల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, దర్యాప్తులో ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేపట్టి చట్టపరంగా నేరస్థులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పేర్కొన్నారు.శుక్రవారంనాడు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హల్ లో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో బాగంగా ముందుగా జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలో పెండింగులో ఉన్న కేసుల వివరాలను, యు.ఐ. కేసులను అడిగి పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి కృషి చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ తమ పరిదిలో జరిగే నేరాలలో పకడ్బదీగా విచారణ చేసి నిందితులపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ అధికారులకు సూచించారు. కేసులు విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని,ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి కేసు విచారణలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని పకడ్బదీగా విచారణ చేపట్టాలని, పార్ట్–1, పార్ట్–2 స్టేట్మెంట్ రికార్డ్,సి.డి.ఎఫ్ ఫీల్ చేయుట, పోటోస్ , ప్రాపర్టీ సీజ్, నిందితుల వివరాలు ఎంట్రి చేయట, రిమాండ్ డైరీ చార్జి షీట్ ఫీల్ చేయుట తదితర అంశాల పై ఆయా కేసులలో ఫైల్ లను పరిశీలించి ఎస్.హెచ్.ఒ లకు తగు సూచనలు చేశారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్షలు పడేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను ఖచ్చితంగా పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు వారికి తగు సూచనలు చేయాలని అదేశించారు. ఓ.ఈ లు ఎవరు కుడా పెండింగ్ లో ఉంచుకోవద్దు అని, ఆయా వర్టికల్ కు హొబందించి సిబ్బంది పనితీరును రోజు వారిగా సమీక్షించుకోవాలని ఎస్సై లకు సూచించారు. ప్రాపర్టీ నేరాల పై నిఘా ఉంచి దృష్టి సాధించాలని అన్నారు. సస్పెకట్స్ మరియు షీట్స్ పైన అధికారుల నిఘా ఉండాలన్నారు.నేరాల నియంత్రణలో చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. 5ఖి విధానంలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని,ఫైళ్లను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య,మహబూబాబాద్ ఇంఛార్జి డీఎస్పీ రమణ బాబు, తొర్రూరు డిఎస్పీ రఘు, ఏ.అర్ డిఎస్పీ జనార్ధన్ రెడ్డి,సిఐలు, ఎస్.ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

# వీఓఏలు మానవహారంతో నిరసన

**మహబూబాబాద్ టౌన్, మార్చి 17 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా పట్టణంలోనీ వివేకానంద సెంటర్ చౌరస్తా లో ఐ కే పీ వీఓఏ లు మానవహారం నిర్మించి నిరసనలు తెలిపారు ఈ సందర్భంగా వివోఏ ల రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఇదే ఉద్యోగం చేస్తున్నానని గత కొంతకాలంగా ఆన్లైన్లో విధానంలో విధులు చేస్తున్నామన్నారు. మరో నేత సుధాకర్ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ బడ్జెట్లో నిధులు మంజూరు చేస్తామని చెప్పి గౌరవ వేతనంగా 3900 ఇస్తున్నారు అలాగే బీమా సౌకర్యం కూడా కల్పించాలని మహిళలకు పావలా వడ్డీ రుణాలు, అభయహస్తం వివల్ఆర్ కల్పించాలని కోరారు బడ్జెట్లో 1500 కోట్లు ఇచ్చినట్టే ఇచ్చి మూడు సంవత్సరాల నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఈ సంవత్సరం 750 కోట్లు ఇచ్చారని గత ప్రభుత్వంలో 10 వెలు వస్తే ఇప్పుడు 1500 నుంచి 2 వెలు వరకు మాత్రమే వస్తున్నాయని పని విషయానికి వచ్చేసరికి 24 గంటలు ఆన్లైన్లోనే పని చేయాల్సి వస్తుందని అన్నారు. 20 రూపాయల వేతనం ఉన్నప్పటి నుంచి ప్రాజెక్టులో పని చేస్తున్నామని గ్రామ సంఘాల నుంచి 2 వెలు ప్రాజెక్ట్ నుంచి 3 వెలు మొత్తం కలిపి



5 వెలు ఇస్తున్నారని ప్రభుత్వం ఏర్పడ్డాక మీకు గుడ్ న్యూస్ చెప్తామని చెప్పి మభ్యపెడుతూ పట్టించుకోకుండా ఇచ్చే 2 వెలు కూడా డైరెక్ట్ గా ఇవ్వకుండా గ్రామ సంఘం ఖాతాలోనే ఇస్తున్నారని గ్రామ సంఘ తీర్మానం లేకుండా నేరుగా తమ ఎకౌంట్లో పడేవిధంగా చూడాలని గూడూరు వివోఏ శ్రీలత డిమాండ్ చేశారు . తమ డిమాండ్లు నెరవేరకపోతే కలెక్టరేట్ ను ముట్టడిస్తామని రాష్ట్రవ్యాప్తంగా వివోఏలు అసెంబ్లీని ముట్టడించి రాష్ట్ర మొత్తం స్తంభించేలా చేస్తామని హెచ్చరించారు

# గ్రంథసేకరణ కార్యక్రమంలో బాగస్వాములుకండి

**– మహబూబాబాద్ జిల్లాగ్రంధాలయసంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు.**

**......పిలుపునకు స్పందించి అనేక పుస్తకాలు అందజేసిన మెంటల్ ఎబిలిటర్ బద్రీకుసమ..**

**మహబూబాబాద్, మార్చి 17 (మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యావంతులు, మేధావులు, పుస్తకప్రియులు భవిష్యత్ తరాలకు కానుకగా పుస్తకాలను విరాళంగా అందజేయాలని, గ్రంథసేకరణ కార్యక్రమానికి సహకరించాలని మహబూబాబాద్ జిల్లాగ్రంధాలయసంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు కోరారు.శుక్రవారంనాడు మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయసంస్థ ఆద్వర్యంలో చేపట్టిన గ్రంథసేకరణ కార్యక్రమాన్ని చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ప్రారంబించారు.జిల్లా గ్రంధాలయసంస్థ ఇచ్చిన పిలుపునకు స్పందించిన ప్రముఖ మెంటల్ ఎబిలిటర్ బద్రికుసుమ పోటీపరీక్షలకు ఉపయోగపడే అనేక రకాల పుస్తకాలను తమ సమీపబంధువు శారద ద్వారా పంపించి జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మన్ నవీన్ రావుకు అందజేశారు.మహబూబాబాద్



జిల్లాగ్రంధాలయసంస్థ వారు మంచి కార్యక్రమం తీసుకున్నారని, త్వరలోనే తనవంతుగా మరిన్ని పుస్తకాలను అందజేస్తానని బద్రీకుసుమ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంధాలయసంస్థ కార్యదర్శి శ్రీలత, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మనం మహబూబాబాద్

# అకాల వర్షంతో నష్టపోయిన మిర్చి, మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.....

**– తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్యా హరినాయక్.**



**గార్ల, మార్చి 17 (మనం న్యూస్) :** అకాల వర్షంతో నష్టపోయిన మిర్చి, మొక్కజొన్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్యా హరి నాయక్ డిమాండ్ చేశారు.గురువారం కురిసిన అకాల వర్షానికి గార్ల మండలంలోని కోట్యా నాయక్ తండ, పోచారం, పుల్లూరు, కిష్టాపురం, ముల్కనూర్ వివిధ గ్రామాల్లో తెలంగాణ గిరిజన సంఘము ఆధ్వర్యంలో శుక్రవారంనాడు సర్వే చేసి పరిశీలించారు.వర్షానికి మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయని చేతికి అందిన పంటలు వర్షంతో తడిసిపోయాయని తడిసిన మిర్చి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు లకావత్ శ్రీను నాయక్ ,కృష్ణ, వీరమ్మ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 21న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**మహబూబాబాద్, మార్చి 17 (మనం ప్రతినిధి):** జె ఎస్ ఆర్ గ్రూప్ సన్ సిటీ రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు మార్కెటింగ్ మేనేజర్ పోస్టులకు నిర్వహిస్తున్న జాబ్ మేళాను జిల్లా నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఉపాధి అధికారి ఆర్ డి ఎన్ వి రామకృష్ణ శుక్రవారం నాడు ఓ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో 21/3/2023 నా మహబూబాబాద్ లేదా తెలంగాణలో ఎక్కడైన పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్ పోస్టుల కొరకు అర్హులైన స్త్రీ పురుష అభ్యర్థులు జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలన్నారు.మొత్తం 50 ఖాళీ పోస్టులకు 18 సంవత్సరాలు పైబడి పదవ తరగతి పాస్/ఫేయల్ అయిన స్త్రీ పురుష అభ్యర్థులు తమ వెంట విద్యార్హత సర్టిఫికేట్లు, ఆదార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, పాన్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని హాజరు కావాలని ఆయన కోరారు.పూర్తి వివరాలకు 9959905034 లేదా 9948147645 నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.



# చినుకు పడితే చెరువును తలపించే బస్టాండు అవరణాలు

**మహబూబాబాద్ టౌన్, మార్చి 17 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా పట్టణంలో ఉన్న బస్టాండ్ పరిసరాల పరిస్థితి ఇప్పటికీ అద్వాన్న పరిస్థితుల్లోనే ఉంది ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్నప్పుడు పెద్దగా పట్టించుకోకపోయినా ప్రస్తుతం జిల్లా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా బస్టాండ్ పరిసరాలు చినుకు పడితే ఏటిని తలపించేల తయారైంది.. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ పరిస్థితి ఇలా ఉంటే మండల కేంద్రాల్లో ఇంకా ఎలా ఉంటుంది అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోజు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఎక్కువమంది ఇదే రోడ్డుపై ప్రయాణం చేస్తుంటారు రోడ్డుపై నీళ్లు నిలిచి ఉండడం వల్ల వచ్చిపోయే భారీ వాహనాల తో రోడ్డు గుంతలుగా మారి ప్రజా రవాణా వ్యవస్థకు ఇబ్బందిగా మారింది ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు తగు చర్యలు తీసుకొని ప్రజా రవాణా వ్యవస్థకు అడ్డంకులు తొలగిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు..

# ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ అరెస్ట్‌ను ఖండించండి

## – బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు

**మరిపెడ, మార్చి 17 (మనం న్యూస్) :** టిపిపిఎస్సి ద్వారా నిర్వహించిన పరీక్షలను రద్దుచేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో శాంతియుతంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ , రాష్ట్ర నాయకులను అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ శుక్రవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో బిఎస్పీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు మాట్లాడుతు తెలంగాణ రాష్టంలో ముప్పై లక్షల మంది నిరుద్యోగులు వివిధ ఉద్యగాలకు పరీక్షలు రాసిన క్రమంలో పేపర్లు లీకై నిరుద్యోగులు ఆందోళనకు గురవుచున్న సందర్బంగా ఆరెస్పి వారికి వెన్నుదన్నుగా ఆమరణ నిరాహార దిక్షకు నిర్ణయం తీసుకున్నడని అన్నారు. డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ టిపిపిఎస్సి చైర్మన్ గా ఉన్నప్పుడు ఏఒక్క చిన్న ఘటన జరగలేదని పారధర్శకంగా పరీక్షలు జరిగి నిరుద్యోగులు ఉద్యోగాలు పొందారని అన్నారు. నిర్లక్ష్యం వహించిన టిపిపిఎస్సి చైర్మన్ జనార్దన్ రెడ్డి తక్షణమే తన ఉద్యోగం నుండి తప్పుకోవాలని, అసమర్థ బిఆరెస్ ప్రభుత్వం వెంటనే అన్ని పరీక్షలను రద్దుచేసి తిరిగి పారదర్శకంగా నిర్వహించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అభ్యర్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆరెస్పి కి ఎలాంటి ఇబ్బంది కలిగిన రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలొ బిఎస్పీ డోర్నకల్ అసెంబ్లీ కోశాధికారి కొండ్రు పరశురాములు, మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి, మండల నాయకులు పొలేపాక ప్రవీణ్ కుమార్, భాషిపంగు వెంకన్న, గుగులోత్ భాసూనాయక్,బానోత్ కిషన్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# 59 జి.ఓ.స్థలాల రిజిస్ట్రేషన్‌లను వేగవంతంగా చేయించాలి : కలెక్టర్



**మహబూబాబాద్, మార్చి 17 (మనం ప్రతినిధి):**59 జి.ఓ. స్థలాల రిజిస్ట్రేషన్ లు వేగవంతంగా చేయించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో 59 జి.ఓ.ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ లు వేగవంతం చేయుంచేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు తో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 59 జీవో రిజిస్ట్రేషన్లలో ఎటువంటి అపోహలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. స్థలాల రిజిస్ట్రేషన్ లపై ప్రజాప్రతినిధులకు కలెక్టర్ అవగాహన పరిచారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని కూడా తెలియజేస్తూ వేగవంతంగా రిజిస్ట్రేషన్లు జరిపేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తాసిల్దార్ నాగ భవాని 22 23 24 16 వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అంటే సంక్షేమం

## – పేద, మధ్యతరగతికి ఆసరా సీఎంఆర్ఎఫ్
## – డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



**మరిపెడ, మార్చి 17 (మనం న్యూస్):** బిఆరెస్ పార్టీ, సీఎం కేసీఆర్ ప్రభుత్వం నిరంతరం బడుగు బలహీనుల సంక్షేమం కోసం పాటు పడుతోందని, తెలంగాణలో పేద వారికి ఆపద సమయంలో ఆదుకునేందుకు సీఎం ఆర్ ఎఫ్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆరెస్ ప్రభుత్వం అని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా సంక్షేమలు, ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకొచ్చే అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణలో మాత్రమే జరుగుతున్నాయన్నారు. ప్రజా హితం కోసం నియోజకవర్గ ప్రగతి కొసం ఎల్లప్పుడు కృషి చేయటం తన బాధ్యత అన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాలతో ప్రజలకు అన్ని విధాల మేలు చేకూరుతుందన్నారు. ఒక్క సీఎం ఆర్ ఎఫ్ కాకుండా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, రైతు బీమా మహిళ సంక్షేమం ఇలా పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత సీఎం కెసిఆర్ దే అన్నారు. ప్రతి ఒక్క మనిషి సంక్షేమం కోసం పాటు పడుతున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. అనంతరం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బాషి పంగు అర్జున్ కు మంజూరైన రూ. 60 వేల చెక్కును, అదే విధంగా మరిపెడ మున్సిపాలిటీ 4 వార్డుకు చెందిన జంపాల సుమతికి రూ. 36 వేల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరుశురాములు, నాలుగో వార్డ్ కౌన్సిలర్ మాచర్ల స్రవంతి భద్రయ్య పాల్గొన్నారు.

# వర్షపు నీరు నిలవకుండా చర్యలు

## – కమిషనర్ సింగారపు కుమార్

**తొర్రూరు, మార్చి 17 (మనం న్యూస్) :** వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలవడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయని సూచించారు. చెత్తను సైతం ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.... వర్షం కారణంగా కాలనీలో నీరు నిలుస్తున్నాయని తెలిపారు. సమస్యలను అధిగమించేందుకు ప్రత్యేక బృందాలు, వాహనాలు, కార్మికులను ఏర్పాటు చేశామన్నారు.నీరు నిలవకుండా శాస్త్రీయ పద్ధతిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీరు నిలవకుండా సాధ్యమైన ప్రాంతాల్లో పైపులైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. భవిష్యత్ లో ఇలాంటీ పరిస్థితులు తలెత్తకుండా పక్కా ప్లానింగ్ తో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఖాళీ ప్లాట్ లలో నీరు నిలవకుండా సంబంధిత ఓనర్లు నీటి తొలగింపు, చెత్త తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీ ప్లాట్లలో నీరు నిలవడంతో దోమలు విజృంభిస్తున్నాయని, అపరిశుభ్రత నిలుపుకొని పందులు స్వైర విహారం చేస్తాయన్నారు. ఈరోజు 13వ వార్డులో వర్షపు నీరు నిలిచినందున జెసిబి సహాయంతో నాళాలోకి మళ్లించామన్నారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్, జవాన్ వెంకన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల తీర్పు కేసీఆర్‌కు చెంప పెట్టు..

## – బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు



**తొర్రూరు, మార్చి 17 (మనం న్యూస్) :** మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి ఏవీఎస్ రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా ఈరోజు తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల తీర్పు కేసీఆర్ కు చెంప పెట్టు అని తెలిపారు.కేసిఆర్ సర్కారు నియంతృత్వ, నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని మేధావులు ఈ తీర్పు ద్వారా స్పష్టం చేశారు అని తెలిపారు.317జీవో పెట్టి ఉపాధ్యాయులను నరక యాతన పెట్టిన కేసీఆర్ కు ఉపాధ్యాయులు కర్రు కాల్చి వాత పెట్టారని తెలిపారు.ఈ విజయం స్పూర్తి తో మరింత ఉత్సాహంతో బీజేపీ కార్యకర్తలు కష్ట పడి పనిచేసి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలి అని తెలిపారు.బీజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారు ఉపాధ్యాయుల పక్షాన నిలబడి పోరుబాట చేసిన ఫలితంగా ఈ రోజు ఉపాధ్యాయ వర్గాలు బీజేపీ అభ్యర్థి ని గెలిపించి ఆశీర్వాదించారని ,సంజయ్ గారి త్యాగం వృదా కాలేదని ఆయన అన్నారు.బీజేపి కార్యకర్తలకు ఈ విజయం బూస్టింగ్ లాంటిది అని తెలిపారు, బీజేపీ కి అండగా నిలిచిన ఉపాధ్యాయ వర్గాలకు ధన్యవాదాలు తెలియజేశారు కేసీఆర్ పాలన పై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ తీర్పుతో స్పష్టం అయింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు పరుపాటి రాం మోహన్ రెడ్డి,అలిసేరి రవిబాబు,బొమ్మనబోయిన కుమార్,పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్,నూకల నవీన్, గుండా సురేష్, ఉదయ్,పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలకు బీజేపీ రహస్య సర్వే ?

**మహబూబాబాద్ టౌన్, మార్చి 17 (మనం న్యూస్) :** మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎన్ని పార్టీలు ఎంత మంది బరిలో ఉన్న గెలుపు గుర్రాలు ఎవరో తర్వాత ఏ పార్టీ తీర్థం పుచ్చుకుంటారో ప్రజలకు అంతు పట్టడం లేదు.అధికార పక్షం నుంచి చూస్తే తనకు టికెట్ రాకపోతే భవితవ్యం ఏమిటి అని తన భవితవ్యం ఏమిటా అని ఇతర పార్టీలకు వెళ్లే అవకాశం ఉందని రహస్య వర్గాల విశ్వసనీయ సమాచారం ఇది అధికార పక్షానికి మాత్రమే కాకుండా ప్రతిపక్షాలన్నిటిలోనూ తమ సీటు కోసం ఎవరు ఎప్పుడు ఏ పార్టీ తీర్థం తీసుకుంటారో అని తమ ఎవరికి ఓటు వేయాలో అర్థం కాని పరిస్థితి ఎదురవుతుందని ప్రజలు వాపోతున్నారు ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి వచ్చే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఒక రహస్య సర్వే నిర్వహించిందనీ మహబూబాబాద్ నియోజకవర్గ సీటు కోసం ఇప్పుడు ఒక మహిళ నేత మరియు ఇంకొక కొత్త అభ్యర్థి కూడా బిజెపి రాష్ట్ర ప్రభుత్వ నేతల కనుసైగల్లో ఉన్న మరొక నేత తమ అనుచరునికి ఇప్పించడానికి ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్టు వినికిడి వర్గాల ద్వారా తెలిసింది ప్రస్తుతం ఉన్న నేతకు కూడా ప్రజల్లో ఆదరణ లేకపోవడం ప్రజలతో సన్నిహితంగా కలవకపోవడం కూడా ఇందుకు ఒక కారణమై ఉండొచ్చని అందువలన బి ఫామ్ అభ్యర్థిత్వం కోసం కొత్తనేతను వెతికే పనిలో పడ్డట్టు ప్రస్తుతం ఉన్న బిజెపి నేత పేరును ప్రజలలో ప్రస్తావించినప్పుడు నోరెల్లిబెట్టినట్లు సర్వే సమచారం. త్వరలోనే ఆ పేరును ప్రకటించే అవకాశం ఉందని రహస్య వర్గాల ద్వారా తెలుస్తోంది. వచ్చే ఆ నేత అధికార పార్టీలో ఓ ముఖ్య నేత అని అధికారపార్టీ ఓటు బ్యాంకును చీల్చే ప్రయత్నం చేయొచ్చని బి జే పి యత్నిస్తుందని అనుకుంటున్నారు ఆ ప్రయత్నం ఎంత వరకు ఫలిస్తుందో వేచి చూడాలి...

# సీపీఎం జనచైతన్య యాత్ర

**మహబూబాబాద్ టౌన్, మార్చి 17 (మనం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని ఎం అర్ ఓ కార్యాలయం ఎదుట సి పిఎం జన చైతన్య యాత్ర బహిరంగ సభ జరిగింది. ప్రజా స్వామ్యం, లోకికత్వం , సామాజిక న్యాయం పరిరక్షణే లక్ష్యంగా ఈ సభ జరుగుతుందని బి జే పి మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మోడీ అమిత్ షా నేతృత్వంలో కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై బారాలను మోపి 23 కోట్ల ప్రజలను పేదలను చేసిందని 400 రూపాయల గ్యాస్ ను సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయిందని ప్రభుత్వ రంగంలో ఉన్న భూములు ఆస్తులను కార్పోరేట్ కంపెనీలకు కట్టబెడ్తుందని ఈ మతతత్వ పార్టీలకు దూరంగా ఉండాలి అని సి పి ఐ రాష్ట్ర కమటీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి పి ఎమ్ నేత తమ్మినేని వీరభద్రం, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్, పాల్గొన్నారు...

